జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 34 | హైదరాబాద్, నవంబరు 29 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## యాదాద్రి పవర్ ప్రాజెక్టు...
# దేశ కీర్తిప్రతిష్టను పెంచుతుంది
### హైదరాబాద్ సహా అన్ని ప్రాంతాలకు విద్యుత్ కనెక్టివిటీ
### 10 వేల మంది సిబ్బందికి టౌన్ షిప్
### సీఎండీ ప్రభాకర్ రావును అభినందించిన సీఎం కేసీఆర్



నల్లగొండ : దామరచర్లలో నిర్మాణంలో యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను సీఎం కేసీఆర్ సోమవారం పరిశీలించారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రులు జగదీశ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్ సోమేశ్ కుమార్, సీఎండీ ప్రభాకర్ రావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను కేసీఆర్ ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. ప్లాంట్ నిర్మాణ పనుల తీరును అధికారులను అడిగి తెలుసుకున్ఆనరు సీఎం. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టు యావత్ దేశ కీర్తిని పెంచుతుందని సీఎం పేర్కొన్నారు. 4 వేల మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని తెలిపారు. రాష్ట్ర రైతులు, ప్రజల శ్రేయస్సును కాంక్షించి ప్రయివేటు, కార్పొరేట్ల ఒత్తిడికి లొంగకుండా ప్రభుత్వ రంగంలోనే థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్రాజెక్టు వేగంగా పూర్తి చేయాలని మంత్రి జగదీశ్ రెడ్డి, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్ రావు, అధికారులకు కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు.

**హైదరాబాద్ సహా అన్ని ప్రాంతాలకు విద్యుత్ కనెక్టివిటీ**

ప్లాంట్ ఆపరేషన్‌కు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. యాదాద్రి ప్లాంట్ నుంచి హైదరాబాద్ సహా అన్ని ప్రాంతాలకు(మిగతా 2లో..)

## తెలంగాణకే మణిహారంగా
# అంబేద్కర్ భారీ విగ్రహం: మంత్రి కొప్పుల



హైదరాబాద్ : ట్యాంక్‌బండ్ ఒడ్డున ఏర్పాటు చేస్తున్న భారతరత్న డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహం తెలంగాణ రాష్ట్రానికే మణిహారంగా నిలుస్తుందని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డితో కలిసి మంత్రి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి పనులను పూర్తి చేస్తామని, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్‌కు అంబేద్కర్ అంటే ఎంతో గౌరవమని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పాటం ఏర్పాటైందన్నారు.దేశంలోనే భారీ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రంలో నెలకొల్పుతామని, స్మృతి వనాన్ని తీర్చిదిద్దుతామని సీఎం ప్రకటించారని మంతి ఈశ్వర్ గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో జనరంజక పాలనను కేసీఆర్ అందిస్తున్నారన్నారు. విగ్రహం అడుగు భాగంలో పార్లమెంట్ తరహా నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. విగ్రహం కిందభాగంలో అంబేద్కర్ ఫొటో గ్యాలరీతో పాటు ఆయన గొప్పతనం, జీవిత చరిత్రను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో సినిమా థియేటర్ ఉంటుందని చెప్పారు. పనులు వేగవంతంగా సాగుతున్నాయనిన్నారు. వచ్చే ఏడాది అంబేద్కర్ జన్మదిన వేడుకలు సందర్భంగా విగ్రహాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.

## డిఫెన్స్ రంగంలో పెట్టుబడులకు
# తెలంగాణ అనుకూలం: కేటీఆర్



హైదరాబాద్ : డిఫెన్స్ రంగంలో పెట్టుబడులకు తెలంగాణ అత్యంత అనుకూలమైన ప్రాంతమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారాకరామారావు అన్నారు. సీసీఐ, సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అండ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఎస్ఐడీఎం ఆధ్వర్యంలో జరిగిన డిఫెన్స్ కంపెనీల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఢిల్లీ వేదికగా జరిగిన సమావేశంలో కేటీఆర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో డిఫెన్స్ తయారీ రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు. దేశంలో అతిపెద్ద డిఫెన్స్ ఈకో సిస్టం కలిగి ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని, గత 7సంవత్సరాలకుపైగా కాలంలో ఇక్కడి డిఫెన్స్ ఈకో సిస్టం భారీగా విస్తరించిందని కేటీఆర్ తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో స్థానికంగా సుమారు 1000కిపైగా ఎంఎస్ఎంఈ సంస్థలు పని చేస్తున్నాయని చెప్పారు.

**మిస్సైల్ హబ్ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్**

తెలంగాణలో ఉన్న డిఫెన్స్ పరిశోధన, అభివృద్ధి రంగం అత్యంత కీలకమైనదని, ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి మిస్సైల్ హబ్ ఆఫ్ ఇండియాగా పేరు ఉన్నదన్నారు. ఇక్కడే డీఆర్‌డీవో, బెల్, హాల్ అనేక రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు ఉన్నాయన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్, డిఫెన్స్ సంస్థలు సైతం తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అమెరికా, యూకే, ఫ్రాన్స్, ఇజ్రాయిల్, అనేక ఇతర దేశాలకు (మిగతా 2లో..)



### బైంసాలో బండి సంజయ్ పాదయాత్రకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..

హైదరాబాద్: బండి సంజయ్ పాదయాత్రకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది తెలంగాణ హైకోర్టు. భైంసా బయట బహిరంగ సభ పెట్టుకోవాలని సూచించింది. పాదయాత్ర భైంసా టౌన్ మీదుగా వెళ్ళకూడదని ఆదేశించింది. బైంసాకి మూడు కిలోమీటర్ల దూరంలో సభ పెట్టుకోవాలని కోర్టు సూచన చేసింది. లా అండ్ ఆర్డర్ విషయం లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పాదయాత్రలు, ర్యాలీలు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, వాటిని అనుమతి నిరాకరించడం సరికాదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. (మిగతా 2లో..)

## తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు
# బీజేపీ ప్రభుత్వం కుట్ర: హరీశ్‌రావు



సిద్దిపేట : తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సిద్ధిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం, జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి.. బీజేపీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఎందుకు జరుగడం లేదని ప్రశ్నించారు.తెలంగాణకు ఎఫ్ఆర్‌బీఎం కింద రూ. 15వేల కోట్లు, బోరుబాయిల కాడ మీటర్లు పెట్టలేదని తెలంగాణకు రావాల్సిన రూ. 6వేలకోట్లను బీజేపీ కక్షతో నిలిపివేసిందని మండిపడ్డారు. రైతన్నల కోసం రాష్ట్రానికి రావాల్సిన రూ. 6వేలకోట్లను సీఎం కేసీఆర్ వదులుకున్నారని తెలిపారు. నూతనంగా ఏర్పాటైన కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో కొత్త ఇంటిగ్రేటెడ్ మండల ఆఫీస్‌ను ఏర్పాటు చేస్తామని, వచ్చే జనవరి – ఫిబ్రవరి వరకు కుకునూరుపల్లికి రాలు రాబోతుందన్నారు. కుకునూరుపల్లికి రైలు వస్తే తిరుపతికి వెళ్లొచ్చని, కరీంనగర్, హైదరాబాద్ నగరాలకు వెళ్లవచ్చన్నారు.కొత్తగా ఏర్పాటైన మండలాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇవాళ కుకునూరుపల్లి ప్రజల కళ్లల్లో బతుకమ్మ, దసరా పండుగ కలిసి వస్తే ఎంత సంతోషం ఉంటుందో.. అంత సంతోషి చూస్తున్నామన్నారు. ఆడపిల్లల చదువు కోసం ప్రతి మండలానికి రెసిడెన్సియల్ స్కూల్ ఏర్పాటు చేశామని, ఆడ పిల్లలకు సిద్ధిపేట, జగదేవపూర్, గజ్వేల్‌లో మహిళా డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలతో బాల్య వివాహాలు ఆగాయన్నారు. వరి ధాన్యం కొనుగోలు చేసి రెండు రోజుల్లోనే డబ్బులు అందిస్తున్నామని, యాసంగిలో గుంట ఎండకుండా రెండు పంటలకు కాళేశ్వరం నీళ్లను అందిస్తున్నట్లు వివరించారు. ఇక నుంచి స్థల రిజిస్ట్రేషన్ కోసం కొండపాక, గజ్వేల్ వెళ్లాల్సిన పని లేదన్నారు. కుకునూరుపల్లిలోనే రిజిస్ట్రేన్లు ఉంటాయని, అన్ని హంగులతో కుకునూరుపల్లి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## అదానీ పోర్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు..
### పోలీస్ స్టేషన్‌పై దాడి, 3,000 మందిపై కేసు



తిరువనంతపురం: అదానీ పోర్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా కేరళలో నిరసనలు కొనసాగుతున్నాయి. కొందరిని అరెస్ట్ చేయడంపై ఆగ్రహించిన స్థానికులు ఆందోళనకు దిగి పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారు. దీంతో పలువురు పోలీసులు గాయపడగా, లక్షల్లో ఆస్తి నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో సుమారు మూడు వేల మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. కేరళ రాజధాని తిరువనంతపురం సమీపంలో ఈ సంఘటన జరిగింది. విజింజం సముద్ర తీరంలో అదానీ గ్రూప్ చేపట్టిన పోర్టు నిర్మాణాన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. తీరం కోతకు గురవుతుందని, తాము జీవనోపాధిని కోల్పోతామని ఆ ప్రాంత మత్స్యకారులు ఆందోళన చేస్తున్నారు. వందలాది మంది కాథలిక్ ఫాదర్ల నేతృత్వంలో కొన్ని నెలలుగా నిరసనలు కొనసాగుతున్నాయి. పోర్ట్ ఎంట్రన్స్‌ను బ్లాక్ చేసి సామగ్రి రవాణాను అడ్డుకున్నారు. దీంతో గత మూడు నెలలుగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. 15 మంది కేథలిక్ ఫాదర్స్‌తో సహా వంద మందిపై పలు కేసులు నమోదయ్యాయి.కాగా, ఇటీవల ప్రాజెక్టుకు రాళ్లను తరలిస్తున్న 25 లారీలను నిరసనకారులు అడ్డుకుని వెనక్కి పంపారు. అలాగే నిర్మాణ ప్రాంతంలో ఉన్న మరో 25 లారీలు అక్కడి నుంచి వెళ్లనీయలేదు. ఈ నేపథ్యంలో పోర్టుకు మద్దతిచ్చే వర్గం (మిగతా 2లో..)

## న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు
## వ్యాఖ్యలపై 'సుప్రీం' ఆగ్రహం..



ఢిల్లీ: హైకోర్టు న్యాయమూర్తుల నియామకం విషయంలో సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులపై కేంద్రం జాప్యం చేస్తుండడంపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కొలీజియం సిఫారసు చేసినప్పటికీ హైకోర్టు న్యాయమూర్తుల నియామకంలో జరుగుతున్న జాప్యాన్ని సవాల్ చేస్తూ బెంగళూరుకు చెందిన అడ్వొకేట్ అసోసియేషన్ బెంగళూరు దాఖలు చేసిన పిటిషన్ న్యాయమూర్తుల నియామకాల్లో జరుగుతున్న జాప్యాన్ని సవాల్‌చేస్తూ అడ్వొకేట్స్ అసోసియేషన్ బెంగళూరు దాఖలుచేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్, జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది.
(మిగతా 2లో..)



# షర్మిలమ్మ పాదయాత్ర బస్సును దగ్ధం చేయటం అరాచకం



బోనకల్, నవంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న వైయస్సార్ టిపి అదినేత్రి షర్మిల అక్క పాదయాత్ర బస్సును దగ్ధం చేయడం అరాచకమని వైయస్సార్ టిపి మండల నాయకులు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రస్థానం పాదయాత్ర చేస్తుంటే అడుగడుగునా టిఆర్ఎస్ గుండాలు పాదయాత్రకు అడ్డుపడటం దుర్మార్గమని వారు విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలిదిస్తుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం తట్టుకోలేక ఇలాంటి అరాచక పనులు చేపిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వం గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే నాలుగు రోజుల క్రితం కేసీఆర్ బిడ్డను ఒక బీజేపీ నాయకుడు దూషించినందుకు ఒక ఆడపడుచు అని చూడకుండా ఇలా దూషించడం తప్పేనని షర్మిలమ్మ బిజెపి నాయకులపై మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం ఒక మాజీ సీఎం కూతురు పార్టీ పెడితే ఆమె చేస్తున్న పాదయాత్రలో జన సమీకరణను చూడలేక టిఆర్ఎస్ పార్టీ నాయకులు అరాచకాలు సృష్టిస్తున్నారని, ఈ తెలంగాణ ప్రభుత్వం మహిళలపై అరాచకాలు సృష్టిస్తుంటే ఏమి చేస్తున్నారని, ముందు ముందు తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా పాలిస్తాడని వారు విమర్శించారు. ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు. మహిళలపై అరాచకాలు సృష్టించిన టిఆర్ఎస్ నాయకులను, సీఎం కేసీఆర్ వత్తాసు పలుకుతున్నారని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బోనకల్ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు, మండల ఉపాధ్యక్షుడు సైదా బాబు, ముష్టికుంట గ్రామ అధ్యక్షుడు ఎస్కె ఎర్ర మౌలాలి, మండల యూత్ అధ్యక్షుడు మందా నాగరాజు, మండల అధికార ప్రతినిధి మర్రి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో రోడ్డు ప్యాచ్ పనులను చేయించిన కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ విహారిక కాలనీ రోడ్ నెంబర్ 2,3లో ఏర్పడిన రోడ్డు గుంతలను స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సీసీ రోడ్డు ప్యాచ్ పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, కార్యదర్శి రాజు కుమార్ నాయక్,రామాంజనేయులు రెడ్డి,విజయ్,రవినాయక్, రవీందర్,కాంట్రాక్టర్లు యాదగిరి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యలపై 'సుప్రీం' ఆగ్రహం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఇటీవల కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజు చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తులు వ్యక్తి.. అలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

## అదానీ పోర్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు..

(మొదటి పేజీ తరువాయి)

శనివారం నిరసనకు దిగింది. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ, రాళ్ల దాడి జరిగింది. ఈ దాడిలో పోలీసులతోపాటు పలువురు గాయపడ్డారు. దీంతో పోలీసులు కొందరిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. మరోవైపు ఈ కేసులు, అరెస్ట్‌లకు నిరసనగా స్థానికులు ఆదివారం రాత్రి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విజింజం పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారు. విధ్వంసం సృష్టించారు. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్ దాడికి సంబంధించి మహిళలు, పిల్లలతో సహా సుమారు మూడు వేల మందిపై సోమవారం కేసు నమోదు చేశారు. అలాగే కస్టడీలో ఉన్న నలుగురిని స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన జిల్లా యంత్రాంగం చొరవ, సోమవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది.

## యాదాద్రి పవర్ ప్రాజెక్టు... దేశ కీర్తిప్రతిష్టను పెంచుతుంది

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ కనెక్టివిటీ ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బొగ్గు నిల్వలు సహా ఇతర ఆపరేషన్ విషయంలో అధికారులు ముందుచూపుతో వ్యవహరించాలని సూచించారు. పవర్ ప్లాంట్‌కు ప్రతి రోజు అవసరమయ్యే బొగ్గు, నీరు వివరాలపై సీఎం ఆరా తీశారు. నీటి సరఫరాకు కృష్ణా నీటిని సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కృష్ణపట్నం పోర్టు, అద్దంకి హైవేను దృష్టిలో పెట్టుకుని, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఉపాధి కల్పించేందుకే దామరచర్ల ప్రాంతాన్ని ఎంపిక చేశామని తెలిపారు.

## తెలంగాణ అనుకూలం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ప్రముఖ ఓఈఎం (ఒరిజినల్ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్) కంపెనీలు ఒకేచోట ఇంత భారీగా పెట్టుబడులు పెట్టిన నగరం ప్రపంచంలో ఇంకొకటి లేదంటే ఆశ్చర్యం లేదని కేటీఆర్ తెలిపారు. ప్రఖ్యాత డిఫెన్స్ అండ్ ఏరో స్పేస్ సంస్థలైన లాక్ హీడ్ మార్టిన్, బోయింగ్, జీఈ, సాఫ్రాన్ వంటి అనేక కంపెనీలు తమ కార్యకలాపాలను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న విషయాన్ని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

**ప్రాధాన్యరంగంగా స్పేస్ అండ్ డిఫెన్స్**

తెలంగాణ ప్రభుత్వం స్పేస్ అండ్ డిఫెన్స్ రంగాన్ని ఒక ప్రాధాన్య రంగంగా గుర్తించిందని, ఇందులో భారీగా పెట్టుబడులు సాధించేందుకు అవసరమైన పరిపాలనపరమైన సంస్కరణలను చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ టీఎస్ ఐపాస్ విధానం, హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, కోతలులేని 24 గంటల పారిశ్రామిక విద్యుత్ సదుపాయం వంటి అంశాలను తమ పెట్టుబడి ప్రణాళికల్లో పరిగణలోకి తీసుకోవాలని డిఫెన్స్ కంపెనీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్– టాస్క్ ఆధ్వర్యంలో ప్రభుత్వం తన సొంత ఖర్చులతో ప్రైవేట్ సంస్థలకు అవసరమైన మానవ వనరుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దీంతోపాటు ప్రపంచ స్థాయి క్రాన్ ఫీల్డ్ యూనివర్సిటీ వంటి వాటితో సైతం తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందాలను చేసుకుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## ఘనంగా కొడంగల్ అంబెడ్కర్ కూడలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 132 వర్ధంతి



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి28:జ్యోతిరావు పూలే 1827లోపూణేలో మాలి కులానికిచెందిన కుటుంబంలో జన్మించారు .మాలీలు సాంప్రదాయకంగా పండ్లు మరియు కూరగాయల పెంపకందారులుగా పనిచేశారు: కుల శ్రేణి యొక్క నాలుగు రెట్లువర్ణవ్యవస్థలో , వారు శూద్రులలో ఉంచుతారు .జ్యోతిబా దేవుడు పేరు మీద పూలే పేరు పెట్టారు . అతను జ్యోతిబా వార్షిక జాతర రోజున జన్మించాడు. పూలే కుటుంబం, గతంలో గోర్హే అని పేరు పెట్టబడింది, సతారా పట్టణానికి సమీపంలోని కట్గన్ గ్రామంలో దాని మూలాలు ఉన్నాయి .పూలే యొక్క ముత్తాత, అక్కడచౌఘులాలేదా తక్కువ స్థాయి గ్రామ అధికారిగా పనిచేసిన పూణే జిల్లాలోనిఖాన్‌వాడికి మారారు . అక్కడ, అతని ఏకైక కుమారుడు శెటిబా కుటుంబాన్ని పేదరికంలోకి తీసుకువచ్చాడు.ముగ్గురు కుమారులతో సహా కుటుంబం ఉపాధి కోసంపూనాకు వెళ్లారు.వ్యాపార రహస్యాలను వారికి బోధించే పూల వ్యాపారి రెక్కల కిందకు అబ్బాయిలు తీసుకున్నారు. మరియు ఏర్పాటు చేయడంలో వారి ప్రావీణ్యం బాగా ప్రసిద్ధి చెందింది మరియు వారు గోర్హే స్థానంలో పూలే (పుష్ప మనిషి) అనే పేరును స్వీకరించారు .పీష్వా నుండి వారి కమీషన్ల నెరవేర్పు,బాజీ రావ్ రాచరికం యొక్క ఆచారాలు మరియు వేడుకల కోసం పూల దుప్పట్లు మరియు ఇతర వస్తువుల కోసం అతన్ని ఎంతగానో ఆకట్టుకున్నాడు, అతను వారికిఇనామ్విధానం ఆధారంగా 35 ఎకరాల (14 హెక్టార్లు) భూమిని అందించాడు, దీని వలన దానిపై ఎటువంటి పన్ను చెల్లించబడదు. పెద్ద సోదరుడు ఆస్తిని పూర్తిగా నియంత్రించడానికి కుతంత్రం చేసాడు, చిన్న ఇద్దరు తోబుట్టువులు, జ్యోతిరావు పూలే తండ్రి, గోవిందరావు వ్యవసాయం మరియు పూల అమ్మకం కొనసాగించారు.కావున ఇటువంటి మహానియల జయంతులూ వర్ధంతులు కాదు చరిత్రలు కిందిస్థాయి వరకు చేరేలా ప్రతిఒక్కరు కృషిచేయాలి అను సంఘ నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో కొడంగల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, బీసీ తాలూకా సంఘ అధ్యక్షులు భీమరాజు రవీంద్రా చారి బలరాజ్ లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్ అంబెడ్కర్ తాలూకా అధ్యక్షులు రమేష్ బాబు, ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చంద్రయ్య సాయిలు స్వరో తాలూకా అధ్యక్షులు సాయిలు స్వేరో మండల అధ్యక్షులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప ఆర్ వి ఆర్ సిండికేట్ ఆధ్వర్యంలో అన్నదానం



మధిర నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆర్ వి ఆర్ సిండికేట్ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో మాలాదారులకు మండల పూజలో భాగంగా అన్నదాన కార్యక్రమం పబ్బతి సుబ్బారావు ధనలక్ష్మి వర్తక సంఘంకళ్యాణ మండపంలోశ్రీ స్వామి అయ్యప్ప అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో 34వ రోజు జరిగిన అన్నదాన కార్యక్రమానికి దాత హ కేర్ హాస్పిటల్ వారు వారి కుటుంబానికి స్వామివారి ఆశీసులు ఉండాలని కోరుకుంటున్నము ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ స్వామి అయ్యప్ప కు భవానీలకు గోపయ్య స్వాములకు శివ స్వాములక్కు అందరకు కార్తీక మాస శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్తీకమాసంలో సోమవారంనాడు ఆర్ వి ఆర్ సిండికేట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో మాకు అవకాశంం ఇచ్చినందుకు సిండికేట్ సభ్యులందరికీ అభినందనల్ను తెలుపుతూ స్వాములకు అన్నదానం చేయటం స్వామి అయ్యప్పప దీవెనలు ఉండాలని అన్నదానంం చేయట అన్నం పరబ్రహ్మ స్వరూపిణి వారు తెలిపారు అనంతరం ఆర్ వి ఆర్ వారి సిండికేట్ సభ్యులు హై కేర్ హాస్పిటల్ కుటుంబ సభ్యులు ప్రవీణ్ కుమార్ సన్మానం చేశారు అనంతరం తీర్థప్రసాదాలు అందించారుఈ మండల దీక్ష కాలంలో జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి మాలాధారులు అందరు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఉదయాస్తమాన పూజలు



మధిర రూరల్ నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) మధిర పట్టణంలోని అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో సోమవారం జరిగిన ఉదయాస్తమాన పూజల్లో చేబ్రోలు భాస్కరరావు దంపతులు పాల్గొన్నారు. స్వామివారి 15వ మండల పూజల్లో భాగంగా ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు, మాలధారులకు వారు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చేబ్రోలు భాస్కర్ రావు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన అన్నారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రతి ఒక్కరూ అన్నదానాలు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి బత్తుల శ్రీనివాసరావు స్వామి చెరుపల్లి శ్రీధర్ స్వామి మైనీడి జగన్మోహన్ రావు స్వామి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో బండి సంజయ్ పాదయాత్రకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..

(మొదటి పేజీ తరువాయి)

నిర్మల్ జిల్లా భైంసాలో సోమవారం నుంచి బండి సంజయ్ తలపెట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్రకు పోలీసులు పర్మిషన్ ఇవ్వకపోవడంతో ఉదయం నుంచి హైటెన్షన్ నెలకుంది. పాదయాత్ర కోసం బండి సంజయ్ కరీంనగర్ నుంచి నిర్మల్ వెళ్తుండగా ఆయన్ని పోలీసులు కోరుట్ల సమీపంలోని వెంకటాపురంలో అడ్డుకున్నారు. దీంతో ఆయన కరీంనగర్‌కు తిరిగివచ్చారు. ఆపై కోర్టును ఆశ్రయించారు. హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన కోర్టు.. షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. హైకోర్టు పర్మిషన్‌తో బండి సంజయ్ పాదయాత్ర షెడ్యూల్ ప్రకారం కొనసాగే చాన్స్ ఉంది.

**సభను అడ్డుకోవడం పిరికిపంద చర్య అని బీజేపీ నేతల విమర్శలు**

బండి సంజయ్ పాదయాత్రను అడ్డుకోవడం సీఎం కేసీఆర్ పిరికిపంద చర్యలకు నిదర్శనమన్నారు డీకే అరుణ. బీజేపీ బలపడటాన్ని ఓర్వలేకే ఇలాంటి సిగ్గుమాలిన చర్యలకు దిగుతున్నారని మండిపడ్డారామె. బండి సంజయ్ పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ట్వీట్ చేశారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. అటు తెలంగాణ ప్రభుత్వానికి పోలీసులు తొత్తులుగా మారారని ఆరోపించారు బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ఓటమి తథ్యమన్నారాయన. మొత్తానికి బండి సంజయ్ అరెస్టుతో తెలంగాణ పాలిటిక్స్ మరోసారి హీటెక్కాయి.

## బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపిన దార్శనికుడు పూలే...





అన్నమయ్య జిల్లా :పీలేరు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపి సమాజంలో కుల వివక్ష, లింగ వివక్షలను రూపుమాపడానికి తన జీవితాంతం కృషిచేసిన దార్శనికుడు జ్యోతీరావు పూలే,మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పీలేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు, స్త్రీ విద్య సమాజానికి వెలుగు నిస్తుందని గుర్తించి ఆ దిశగా బాలికల పాఠశాలలను నెలకొల్పిన దార్శనికుడు పూలే అన్నారుబడుగు జనోద్ధారకుడు జ్యోతీరావు పూలే. వర్ధంతి సందర్భంగా మహానుభావుని స్మృతికి నివాళులు అర్పిస్తూ, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి అండగా నిలిచి మనందరం కృషిచేద్దాం అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫులే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఎ.పి. స్టేట్ కో ఆర్డినేటర్ ఎ.బలరాం,ప్రముఖ న్యాయవాదులు పీలేరు నియోజకవర్గ న్యాయవాదుల విభాగం గౌరవ అధ్యక్షులు రఫీ అన్సారీ,పీలేరు నియోజకవర్గ న్యాయవాదుల విభాగం అధ్యక్షులు షౌకత్ అలీ,పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు బిసి రెడ్డప్ప,రిటైర్డ్ ద్యోగుల విభాగం పార్లమెంటు అధ్యక్షులు ఇస్మాయిల్,నియోజకవర్గ అధ్యక్షులు నరసింహులు,పార్లమెంటు యువ జన విభాగం అధ్యక్షులు ఎన్టీఆర్ నఫీస్ అసెంబ్లీ అధ్యక్షులు శంకరయ్య,వ్యాపారుల విభాగం అధ్యక్షులు రెడ్డి మహేష్,నాయకులు పురుషోత్తం,మస్తాన్, జీవన్,స్లుమన్, క్రిష్ణ,అమర్నాథ్, రెడ్డి భాషా,రమణయ్య,రోజ్ రాణీ,షణ్ముగం,చంద్రశేఖర్, శివా,జయరాం, ఆనంద్, హరి, మణి, విష్ణు, ఆంజనేయులు, శ్రీధర్, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి చేరుతారు: జిల్లా ఎస్పీ సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 28 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల జీవన్ దీప్ అనాథ ఆశ్రమం విద్యార్థులకు జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఎస్పీ దంపతులు పిల్లలకు భోజనం వడ్డించారు. జిల్లా ఎస్పీ దంపతులు పుట్టినరోజు సందర్భంగా అనాథ ఆశ్రమ విద్యార్థులతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య వలెనే సాధ్యమైతుందని వారిని ఉత్తేజితం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎస్పీ దంపతులు భోజనం వడ్డించారు. డిసెంబర్ మొదటి వారంలో ఆశ్రమ విద్యార్థులకు షెటర్స్ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జీవన్ దీప్ అనాథ ఆశ్రమ ఇన్చార్జ్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఓటు అనేది చాలా విలువ అయినది ప్రతి ఒక్క యువత అందరూ కూడా ఓటు హక్కును నమోదు చేసుకోండి: బూర్గంపాడు జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపాడు (ప్రజా పాలన.):ఓటు హక్కు చాలా విలువైనదని ప్రతి ఒక్కరు కూడా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అంతేకాకుండా ఆధార్ కార్డుతో ఓటర్ కార్డును అనుసంధానం చేసుకోవాలని లేనియెడల మీ ఓటుని మీరు కోల్పోయే ప్రమాదం ఉందని బూర్గంపాడు జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత ప్రకటనలో తెలిపారు. ఫామ్ సిక్స్ ను ఉపయోగించి మీకు ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చని ఎవరైతే కొత్త ఓటర్లు ఉన్నారు త్వరితగతిన మీ సమీప బిఎల్వోల దగ్గర లేదా మీ సమీప మీసేవ కేంద్రాలలో మీ ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చని వారు తెలిపారు. ఓటు హక్కు అనేది చాలా విలువైనదని ఓటు హక్కు ద్వారానే మీరు నచ్చిన నాయకుని ఎన్నుకోవచ్చని కాబట్టి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు కూడా తమ ఓటు హక్కును నమోదు చేసుకుని ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవచ్చని వారు తెలియజేశారు. యువతీ యువకులందరూ కూడా ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని రాజకీయాల్లోకి యువత పాత్ర ముఖ్యమైనదని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అలాంటి ఓటు హక్కును సరైన సక్రమ మార్గంలో వినియోగించుకొని మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు కల్పించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. అంతేకాకుండా ఈరోజు మహాత్మా డాక్టర్ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ప్రజలందరి తరపున కూడా మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించడం జరిగినది. పూలే యొక్క సంస్కరణలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాలకు దారి చూపిన ధీరుదాతుడని ఆమె ఈ సందర్భంగా కొనియాడారు.

## పోడు భూములన్నింటికీ సర్వే ప్రకారం పట్టాలు ఇవ్వాలి: గ్రామ సభలో తీర్మానం



బూర్గంపాడు( ప్రజా పాలన.)నాలుగు గ్రామపంచాయతీల పరిధిలో పోడు రైతులు గ్రామసభ సారపాకలో జరిగింది సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎఫ్ ఆర్ సి కమిటీ గ్రామసభ లో 2020 డిసెంబర్ నెలలో పోడు రైతుల భూముల్ని బలవంతంగా ఫారెస్ట్ పోలీసు అధికారులు లాక్కున్న భూమిని కూడా సర్వే చేయాలని కందకాలు కొట్టి రైతుల భూముల్ని కూడా లాక్కున్న భూమిని కూడా సర్వే చేయాలని ఫారెస్ట్ అధికారులు.ఆ భూమిని సర్వే చేయాలని గ్రామ సభలో ఎఫ్ ఆర్ సి కమిటీతో పాటు కొందరు గ్రామ పెద్దల తొ అంగీకరించటం జరిగింది .20201 నవంబర్లో ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారు ఆ రైతుల అందరికీ సర్వే చేయాలని ఎఫ్ ఆర్ సి కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్సి కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు ,వైస్ చైర్మన్ కనితి వాసు, పంచాయతీ సెక్రెటరీ మహేష్ బాబు, బిఆర్ఎస్ కొనకంచి శ్రీను, సిపిఐ పేరాల శ్రీను, ఎం కోటేశ్వరరావు, యు సాలయ్య, చక్క నరసింహారావు,భూక్యా రాజమ్మ ,భూక్యా వాలియా, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్‌గా బీపీ నాయక్ నియామకం



బోనకల్, నవంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్ నగరంలోని అన్నాజీ గూడలో ఆదివారం నాడు ముగిసిన భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా శిక్షణ శిబిరాలు రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో వైరా నియోజకవర్గ నాయకులు యువనేత బీపీ నాయక్ ఎస్టీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు సమీర్ ఓరమ్,రాష్ట్ర అధ్యక్షులు జటోత్ హుస్సేన్ ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా బీపీ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గా బాధ్యతలు ఇవ్వడం ద్వారా తన మీద మరింత బాధ్యత పెరిగిందని క్రమశిక్షణతో అందరినీ కలుపుకుంటూ రాష్ట్రమంతటా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ భారతీయ జనతా పార్టీని అధికారంలో తీసుకురావడమే తన ప్రధాన కర్తవ్యమని అన్నారు.అన్నివేళలా పార్టీలో తనను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, గరికపాటి మోహనరావు, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జాటోత్ హుస్సేన్ నాయక్, కొలిపాక శ్రీదేవి, భూక్య శ్రీను,జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్ , జిల్లా నాయకులకు, మిత్రులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి కార్మికుల 11వ వేతన ఒప్పందం 50% పెరుగుదలతో వెంటనే ప్రకటించాలి

### టిఎన్టియుసి, ప్రధాన కార్యదర్శి మణి రామ్ సింగ్



బెల్లంపల్లి నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి: సింగరేణి కార్మికులకు రావలసిన 11వ వేతన ఒప్పందం 50% పెరుగుదలతో వెంటనే ప్రకటించాలని, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి, మణి రామ్ సింగ్ అన్నారు. సోమవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ద్వార సమావేశంలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు,11వ వేజ్ బోర్డు నిర్ణయం కోసం ఎదురు చూస్తున్న కార్మికులకు కనీసం 50 శాతం పెరుగుదలకు జె బి సి సి ఐ, జాతీయ సంఘాలు, సింగరేణి యాజమాన్యం, కోలిండియాపై ఒత్తిడి పెంచి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణలను సింగరేణిలో నిషేధించాలని, సింగరేణి కార్మికులపై ఆదాయపు పన్ను రద్దు చేయాలని, అలవెన్సుల పై పన్ను సి ఐ ఎల్ లో మాదిరిగా చెల్లించాలని, కార్మికులకు నష్టం జరిగేలా తీసుకు వచ్చిన కొత్త కార్మిక చట్టాలను, లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. పదిలక్షలపై సవరించిన గ్రాట్యుటి ప్రకారం పెండింగ్ బకాయిలు 2016 జనవరి నుండి చెల్లించాలని, ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసి, ఒకటవ క్యాటగిరి వేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. గనులలో బొగ్గు ఉత్పత్తి చేసే వివిధ పనులను ప్రైవేటు కాంట్రాక్టర్ కు ఇచ్చే పద్ధతిని మానుకోవాలని, సింగరేణిలో సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు సొంత ఇంటి పథకం లో భాగంగా జిల్లా కేంద్రంలో 250 గజాల స్థలంతో పాటు, యాభై లక్షల వడ్డీ లేని రుణం సదుపాయం కల్పించాలని, ఎన్ఆర్పి మూడవ గనిలో ప్రమాదంలో మరణించిన కృష్ణారెడ్డి, సత్యనారాయణ రాజుల, వారసులకు బేషరతుగా ఉద్యోగాలు ఇవ్వాలని, పెసర కుంట వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయిన సింగరేణి రెస్క్యూ కార్మికులకు బేశరత్ గా రెండు కోట్ల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.గత గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాల ప్రకారం 15 భూగర్భ గనులు, తెరిపించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పిన హామీలను వెంటనే నెరవేర్చాలని, పదవి విరమణ పొందిన కార్మికులకు అదే రోజున టర్మినల్ బెనిఫిట్స్ అందజేయాలని, అన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు టిడిపి హయాంలో ఒక్క పైసా తీసుకోకుండా 30 వేలమంది నిరుద్యోగులకు పరుగు పందెం ద్వారా ఉద్యోగాలను కల్పించిన ఘనత టిడిపిదని, సింగరేణి బి ఐ ఎఫ్ ఆర్ లోకి వెళితే 1263 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పుగా తీసుకువచ్చి 663 కోట్ల రూపాయల రుణం మాఫీ చేయించి సింగరేణిని లాభాల బాటలోకి తీసుకువచ్చింది నారా చంద్రబాబు నాయుడని, సింగరేణిలో మొట్టమొదటిసారిగా లాభాల వాటా ఇచ్చిన ఘనత కూడా టిడిపిదే అని అన్నారు. రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిఎన్టియుసిని గెలిపిస్తే సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ నుండి రక్షిస్తామని అన్నారు. ఈ సమావేశంలో టీ, మణి రామ్ సింగ్, జి, నారాయణ, బొల్లు మల్లయ్య, జి సదానందం, హరికిషన్ పాండే, ఆర్, గంగాధర్ గౌడ్, బి,మధునయ్య, కాసర్ల వెంకటేష్, ఎండి, హసన్, వెంబడి రాములు, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో బూర్గంపాడులో ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు



బూర్గంపాడు ( ప్రజా పాలన.) బూర్గంపాడు మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కే వి రమణ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 132వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా కే వి రమణ మాట్లాడుతూ హుజనుల ఆరాధ్యదైవం స్వర్గీయ మహాత్మ జ్యోతిబాపూలే తన బాల్యం నుండే సమసమాజ స్థాపన కొరకై పోరాడారని. జీవితాంతం తన జీవిత భాగస్వామి అయిన తల్లి సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళా విధ్యావ్యాప్తి, బలహీన వర్గాల విద్యా వ్యాప్తి కొరకై , వితంతు పునఃర్వివాహం కొరకు , సతి సహగమనం రూపుమాపడం కోరకు, బాల్య వివాహాలు వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందని తెలియజేశారు. పూలే దంపతులు సమాజ సేవలో తరించారు సాంఘిక దురాచారాలను రూపుమాపట కొరకై వారి జీవితాన్ని త్యాగం చేశారన్నారు. నవంబరు 28 పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా నివాళి అర్పిస్తూ ఆయన రచించినటువంటి "గులాంగిరి " పుస్తకములో అణిచివేయబడిన వర్గాలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతిపరంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నటువంటి బహుజన వర్గాలు బానిస మనస్తత్వాల నుండి బయటపడి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారని ఈ సందర్భంగా తెలియజేశారు . మహత్మ పూలే దంపతులు జీవితకాలంలో 52 గురుకులాలు ఏర్పాటు చేసి వితంతువులకు మహిళలకు అణగారిన అణిచివేయబడిన వర్గాల పిల్లల విద్యా వ్యాప్తి కొరకై విశేష కృషి చేశారని కొనియాడురు. నేటి యవత అంతా వారి యొక్క ఆదర్శాలను పుణికి పుచ్చుకొని తమ జీవితంలో కొంత సమయాన్ని కేటాయించి ప్రజాశ్రేయస్సు కైరకై సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. అప్పుడు మాత్రమే వారి యొక్క త్యాగాలు వృధా కావన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కే వి రమణ , బూత్ కమిటీ నాయకులు బండ్ల శ్రీనివాసరావు, కేసుపాక రాజేష్ , అలవాల దుర్గాప్రసాద్, కేసుపాక రాము, తోకల సత్తి , తోకల సాయి, తోకల నాని, తోకల సాయికిరణ్, కొమ్ము బన్నీ, తోకల ప్రవళిక, కేసుపాక పెంటమ్మ, కొమ్ము సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు

## అథ్లెటిక్స్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన జిల్లా వాసి: వైరాగాడే ఆనంద్ రావు



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 28 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడా గ్రామానికి చెందిన వైరాగాడే ఆనంద్ రావు సిల్వర్ మెడల్ సాధించారు. సోమవారం తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 27న హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన వెటర్నర్ విభాగములో 1500 మీటర్ల పరువు పందెం, 3 కిలోమీటర్ల నడక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆనంద్ రావు ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ ను సొంతం చేసుకున్నారు. ఆనంద్ రావుకు తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ అకాడమీ కార్యదర్శి రామారావు, సిల్వర్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆనంద్ రావు గెలుపుతో జిల్లా వాసులు పలువురు అభినందించారు.

## ఎట్టకేలకు ఎస్టి కాలనీ విద్యుత్ కష్టాలు తీరాయి



బోనకల్: మండల కేంద్రంలో గిరిజన కాలనీలో గత 5,6 సంవత్సరాల నుండి విద్యుత్ రంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. విద్యుత్ సామర్థ్యం,కరెంటు పంపిణీ వ్యవస్థ సరిగ్గా లేక ప్రతిరోజు గంటల కొద్దీ కరెంటు కోతలు ఉండేవి. కరెంటు కోతలతో గిరిజన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దోమల బెడదతో చిన్నపిల్లలు నిద్రపోక అనేక ఇబ్బందులు పడ్డారు. 5,6 సంవత్సరాల నుండి ఎస్టి కాలనీ ప్రజలు విద్యుత్ అంతరాయంతో కష్టాలు అనుభవించారు. మండల విద్యుత్ అధికారులు స్పందించి ఎస్టీ కాలనీలో సోమవారం నుండి విద్యుత్ మరమ్మత్తులు చేపట్టారు. ఇకనుండి ఎస్టీ కాలనీలో విద్యుత్ కష్టాలు ఉండవని అధికారులు చెప్పారు. ఇన్ని రోజులు కాలనీ ప్రజలు పడ్డ కష్టం ఎట్టకేలకు విద్యుత్ మరమ్మత్తులు సోమవారం పూర్తయ్యాయి. ఎస్టీ కాలనీ ప్రజల విద్యుత్ కష్టాలు చూసి స్పందించిన విద్యుత్ అధికారులు కాలనీలో ఇక విద్యుత్ కష్టాలు ఉండవని విద్యుత్ అధికారులు తెలిపారు. 5, 6 సంవత్సరాల నుండి పడ్డ కష్టాలు ఇక తీరిపోయాయని ఎస్టి కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కాలనీ ప్రజలు విద్యుత్ అంతరాయంపై పడ్డ కష్టాలను విద్యుత్ అధికారులు స్పందించి మరమ్మత్తులు చేసినందుకు, మా కష్టాలు తొలగించినందుకు విద్యుత్ అధికారులకు ఎస్టి కాలనీ ప్రజలు అభినందించారు.



# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 29, నవంబరు 2022


## ఫూలే బోధనలు అనుసరణీయం

సమానులేనని...దేవుడి బిడ్డల్లో కొందరు అగ్ర వర్ణాల వారు మరికొందరు నిమ్న వర్గాల వారు ఎలా అవుతారని ప్రశ్నించాడు. ఆ రోజుల్లోనే అస్పృశ్యతా నివారణ, మహిళా విముక్తి, విద్యా వ్యాప్తి కోసం కృషి చేసిన సామాజిక ఉద్యమకారుడు జ్యోతిబా ఫూలే. జ్యోతిరావు గోవిందరావు ఫూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని సతారా జిల్లా ఖట్గున్ గ్రామంలో జన్మించాడు. నాటి పీష్వా రాజుల దగ్గర జ్యోతిరావు కుటుంబం పూలమాలలు కట్టి అమ్మే వృత్తిని కొనసాగించిన కారణంగా ఫూలే అనే పేరు వచ్చింది. వెనుకబడిన మాలి కులానికి చెందిన ఆయన...కుల కట్టుబాట్ల కారణంగా చిన్ననాటి నుంచే అవమానాలను ఎదుర్కొన్నాడు. యుక్త వయస్సులో ఒక బ్రాహ్మణ మిత్రుని పెళ్లికి హాజరైన జ్యోతిరావును పెళ్లికొడుకు బంధువులు కులం పేరుతో అవమానించి పెళ్లి ఊరేగింపు నుంచి గెంటివేశారు. ఆ అవమానంతో రగిలిపోయిన ఫూలే కులాధిపత్యాన్ని నిర్మూలించడానికి అవిశ్రాంత పోరాటం కొనసాగించాలని ప్రతినబూనాడు. భారతీయ సమాజాన్ని మానవతా విలువల పునాదులపై పునర్నిర్మించడానికి గతంలో ఎందరో మహనీయులు కృషి చేశారు. బుద్ధుడు, కబీర్, గురునానక్, రవిదాస్, చైతన్య, నాందేవ్, వేమన లాంటివారెందరో కుల వ్యవస్థను పూర్తిగా పెకిలించివేసి ప్రత్యామ్నాయ, సమతావాద సంస్కృతిని నిర్మించడానికి పాటుపడ్డారు. ఆధునిక యుగంలో ఈ ఒరవడికి మళ్లీ జీవం పోసి...విద్య వెలుగులో కుల విష వృక్షాన్ని సమూలచ్ఛేదం చేయడానికి ఉద్యమం నడిపి మహాత్ముడై నిలిచాడు జ్యోతిబా ఫూలే. శూద్రులు, అతి శూద్రులపై అగ్రవర్ణాల వారు కొనసాగిస్తున్న దురాగతాలను నిరోధించడానికి ఫూలే 1873 సెప్టెంబరు 24న సత్య శోధక్ సమాజ్ సంస్థను స్థాపించాడు. నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతోపాటు రైతులు, కూలీలను హక్కులకోసం సంఘటితపరిచేందుకు ఈ సంస్థ ద్వారా విశేష కృషి చేశాడు. విద్యాజ్ఞానాలను అందుకోవడం ద్వారానే శూద్ర, అతి శూద్రులు తమ హక్కులను నిలబెట్టుకోగలరని గుర్తించి వారిలో విద్యా వ్యాప్తి కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పరచాడు. దళిత వర్గాల స్త్రీలకు సైతం విద్య అందాలనే ఉద్దేశంతో వారి కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పరిచాడు. దళిత స్త్రీలకు చదువు చెప్పడానికి అగ్రవర్ణాల స్త్రీలు ముందుకు రాని పరిస్థితుల్లో తన భార్య సావిత్రీబాయికి చదువు నేర్పి, ఉపాధ్యాయినిగా తీర్చిదిద్ది ఆమె చేత దళిత స్త్రీలకు చదువు చెప్పించాడు. విగ్రహారాధనను, కుల వ్యవస్థను, వేదాల పవిత్రతను ప్రశ్నించాలని ఫూలే ప్రజలకు ఉద్బోధించేవాడు. మూఢాచారాలను ఖండిస్తూ ప్రజల్లో హేతువాద ధోరణులను పెంపొందింప జేయడానికి సత్య శోధక్ సమాజ్ సభ్యులు పాటుపడ్డారు. పురాణాలు, వేదాలు దైవదత్తమైనవి కావని, మనుషులు రాసినవేనని, నేటి కాలానికి అనుగుణంగా వాటిలో మార్పులు కూడా చేసుకోవచ్చని వాదించేవాడు. కొందరు స్వార్థపరుల వికృత ఆలోచనల్లోంచే కుల వ్యవస్థ ఆవిర్భవించిందని తన సభల్లో వివరించేవాడు. పక్షుల్లో, జంతువుల్లో లేని కుల భేదాలు మానవుల్లో ఎందుకున్నాయని అగ్ర వర్ణాల పండితులను ఆయన నిలదీసేవాడు. బొంబాయితో పాటు మహారాష్ట్ర లోని ముఖ్య పట్టణాల్లో సత్య శోధక్ సమాజ్ శాఖలను స్థాపించి ఉద్యమాన్ని విస్తృతపరిచాడు. కరపత్రాలు, సభలు, చిన్న పుస్తకాల ద్వారా సామాన్య ప్రజల్లో చైతన్యం కలిగించడానికి కృషి చేశాడు. తన భావాల వ్యాప్తి కోసం ఫూలే ఎన్నో పుస్తకాలను రాశాడు. గులాంగిరీ, సత్యార్, ఇషారా, సార్వజనిక్ సత్య ధర్మ పుస్తక్ అందులో ప్రముఖమైనవి. గులాంగిరీ పుస్తకంలో అమెరికా లోని బానిస వ్యవస్థకు, భారతదేశం లోని కుల వ్యవస్థకు గల పోలికలను విశదీకరించాడు. ప్రపంచంలోని పీడితులంతా ఒకే జాతి వారని, ఒకరి నుంచి మరొకరు స్ఫూర్తిని పొందుతూ ఉద్యమించాలని తెలియజెప్పాడు. బావులు, చెరువులు కూడా కులాల వారీగా చీలిపోయిన ఆ రోజుల్లో ఫూలే ఇంటి బావి నీటిని దళిత వర్గాల వారు సైతం తోడుకెళుతుండేవారు. కుల వివక్షను నిరాటంకంగా కొనసాగించడానికి అగ్రవర్ణ దురహంకారులు సృష్టించిన నిచ్చెన మెట్ల వ్యవస్థను కూలదోసి వర్ణ వ్యవస్థ బాధితులందరినీ ఐక్యం చేసి ముందుకు నడిపించిన మానవతావాది ఫూలే. కులం కుళ్లును ఈ గడ్డపై నుంచి పూర్తిగా తుడిచివేసి భారత జాతిని సమతా శిఖరాల ఉన్నత స్థితికి చేర్చడానికి అవిశ్రాంతంగా కొనసాగించిన పోరాటం 1890 నవంబర్ 28న ఆయన తనువు చాలించడంతో ఆగిపోలేదు. ఫూలే రగిలించిన సాంఘిక విప్లవ జ్వాలను ఆ తర్వాత వచ్చిన అంబేద్కర్ అందిపుచ్చుకుని కుల వివక్ష నిర్మూలనా పోరాటాన్ని దేశవ్యాప్త విస్తృత ఉద్యమంగా మలిచాడు. తనలో ఉద్యమ జ్వాలను రగిలించిన గురుత్రయంగా బుద్ధుడు, కబీర్, ఫూలేలను పేర్కొంటూ బాబా సాహెబ్ వారిని గౌరవించేవాడు. దక్షిణాదిన పెరియార్ రామస్వామి...ఫూలే చూపిన బాటలో అగ్రవర్ణ దురహంకారుల ఆగడాలనెదిరిస్తూ ఆత్మగౌరవ ఉద్యమాన్ని కొనసాగించి ఎన్నో విజయాలను సాధించాడు. ఆంగ్లేయుల దాస్యం నుంచి మనం స్వేచ్ఛను పొంది డెబ్బై ఐదేళ్లు గడిచాయి. కుల వ్యవస్థ దాస్యపు సంకెళ్ల నుంచి మాత్రం ఈ జాతికి ఇంకా పూర్తి విముక్తి లభించలేదు. సరికొత్త రూపాల్లో మరింత వికృతంగా ఈ నాలుగు పడగల విషసర్పం ఇంకా బుసలు కొడుతూనే ఉన్నది. మనువాద శక్తులు నేడు మరింత బలాన్ని సంతరించుకుని రాజ్యాంగాన్నే సవాల్ చేస్తున్నారు. ఈ అమానవీయ మను సంస్కృతిని సమూలంగా నిర్మూలిస్తేనే ఈ దేశానికి పట్టిన పీడ విరగడై...మన దేశం ప్రపంచ దేశాల సరసన సగర్వంగా, సమున్నతంగా తలెత్తుకుని నిలబడగలదు. అందుకే నేటి కాలానికి జ్యోతిబా ఫూలే జీవన సందేశం, ఆయన బోధనల ఆవశ్యకత గతంలో కంటే మరింత ఎక్కువగా ఉన్నది !

## సిజెఐ చంద్రచూడ్ - న్యాయ వ్యవస్థ పరిణామాలు



ఇలాంటి నేపథ్యంలో జస్టిస్ చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవలేదు. తన హయాంలో మరే సిజెఐ విషయంలోనూ మోడీ హాజరుకాకపోవడం జరగలేదు. ఇది పొరబాటనీ, ఆయన విముఖతకు నిదర్శనమనీ వ్యాఖ్యలు వచ్చాయి. కొంతమంది ప్రభుత్వ అనుకూల వ్యాఖ్యాతలు రెండేళ్ల పాటు వుండబోయే సిజెఐ చంద్రచూడ్ తీరును కనిపెట్టి వుండాలని రాయడం గమనించదగింది. న్యాయశాఖా మంత్రి కిరణ్ రిజిజు ఈ తరుణంలోనే కొలీజియం వ్యవస్థపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్ణయాధికారం ప్రభుత్వానిదే గాని న్యాయస్థానాలది కాదని చెబుతూ వచ్చారు. మొత్తంపైన గత కొద్ది సంవత్సరాలుగా సుప్రీం కోర్టు ధోరణిలో కొంతైనా మార్పు కనిపించడం, స్వతంత్రత అవసరాన్ని నొక్కి చెప్పడం స్వాగతించదగింది. దీనిపై కేంద్రం స్పందనలూ సుప్రీం తదుపరి అడుగులూ కూడా జాగ్రత్తగా చూడాల్సి వుంటుంది. మోడీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలపైనా సమాఖ్యతత్వం, లౌకిక తత్వం, భావప్రకటనా స్వేచ్ఛ వంటి వాటిపైనా తీవ్ర దాడి చేస్తున్న సమయంలో వాటి రక్షణకు సుప్రీంకోర్టు కీలక పాత్ర వహించాలని ప్రజలు ఆశిస్తున్నారు. భారత ప్రధాన న్యాయమూర్తిగా డి.వై. చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేశాక సుప్రీంకోర్టులో ఇటీవల కొన్ని నూతన పరిణామాలు చూస్తున్నాం. కొలీజియం సిఫార్సులు, కీలక, కేసుల పోస్టింగు రిజిస్ట్రేషన్, బదిలీలు, కేంద్ర న్యాయశాఖ స్పందనలు, కొన్ని రాజ్యాంగ కేసుల విచారణ వంటి అన్ని విషయాల్లోనూ కొత్త వాతావరణం కనిపిస్తున్నది. దేశ చరిత్రలోనే అత్యధికంగా ఏడున్నరేళ్లు సిజెఐగా పనిచేసిన వై.వి.చంద్రచూడ్ కుమారుడైన ప్రస్తుత సిజెఐ రెండేళ్లపైన పదవిలో కొనసాగనుండటం గత పదేళ్లలో ఇదే ప్రథమం. అనేక సందర్భాల్లో స్వతంత్ర విమర్శనాత్మక వైఖరి ప్రదర్శించి సంచలన తీర్పులు ఇచ్చిన సిజెఐ చంద్రచూడ్ పదవీ కాలంపై ముందే చాలామందిలో ఆశావిశ్వాసాలు వ్యక్తమైనాయి. ఎందుకంటే గత కొన్ని సంవత్సరాలుగా మరీ ముఖ్యంగా ప్రధాని మోడీ హయాంలో న్యాయ వ్యవస్థ కేంద్రానికి విధేయంగానూ, అనుకూల రీతిలోనూ వ్యవహరిస్తున్నదనే అభిప్రాయం బలపడింది. అందుకు అనేక ఆధారాలూ వున్నాయి. ప్రజల మౌలిక హక్కులకూ లౌకిక తత్వానికీ సంబంధించిన కేసులు వెనక్కుపోవడం, దేశద్రోహం రాజద్రోహం వంటి పేర్లతో అనేక మంది అభ్యుదయవాదులను దారుణమైన శిక్షలకు గురిచేయడం, పౌరసత్వ సవరణ చట్టం, జమ్ము-కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, ఎన్నికల బాండ్లు ఇంకా అనేకానేక మౌలికమైన అంశాలు ఏళ్లతరబడి విచారణకు నోచుకోవడం లేదు గాని ప్రార్థనా స్థలాల వివాదాలు మాత్రం వదేవదే ముందుకొచ్చాయి. న్యాయమూర్తుల పైన వివాదాలు, ఫిర్యాదులు తీవ్రమైనాయి. అయిదేళ్ల కిందట అప్పటి ప్రధాన న్యాయమూర్తిపైనే సహచర సీనియర్లు ధ్వజమెత్తాల్సి వచ్చింది. హైకోర్టులూ అనేకసార్లు భిన్నాభిప్రాయం వెలిబుచ్చాయి. మరో వంక కేంద్రం ఏకపక్ష జోక్యం, వ్యాఖ్యలు ఒత్తిడి తేవడం కనిపించింది. మాజీ ప్రధాన న్యాయమూర్తిని రాజ్యసభకు పంపడమూ జరిగింది. ఇన్ని పరిణామాల మధ్య సిజెఐగా వచ్చిన జస్టిస్ ఎన్.వి.రమణ అత్యధికంగా జడ్జిల నియామకం చేయడానికి ప్రాధాన్యతనిచ్చారు. పైన చెప్పిన కేసులన్నీ అలాగే వదలి పదవీ విరమణ చేయగా జస్టిస్ యు.యు.లలిత్ ఇంచుమించు రెండు మాసాల పాటు ఆ స్థానంలోకి వచ్చారు. ఆయన సుప్రీంలో కేసులు వేగంగా పరిష్కరిస్తానంటూ పెద్దఎత్తున ధర్మాసనాలకు కేటాయిస్తూ వచ్చారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల వంటి ఒకటి రెండు కేసులు మాత్రం పరిష్కారం చేసి దిగిపోయారు. ఆ సందర్భంగా తాను రాజ్యసభ పదవి వంటివి తీసుకోను గాని పార్లమెంటు ఆమోదించే ట్రైబ్యునళ్లు వంటి వాటిని తీసుకోవడానికి అభ్యంతరం లేదని ప్రకటించారు. ప్రొఫెసర్ సాయిబాబా విడుదలకు హైకోర్టు తీర్పు చెబితే సుప్రీం కోర్టు ఆలస్యం చేసిన తీరుకు తన బాధ్యత లేదని సమర్థించుకున్నారు.

### చంద్రచూడ్ తొలి చర్యలు

సిజెఐగా చంద్రచూడ్‌పై ఆశలుండటానికి కారణముంది. ఆయన ఇచ్చిన తీర్పులు అలాంటివి. 377 అధికరణం స్వలింగ సంపర్కుల కేసు, వివాహేతర సంబంధాలలో మహిళల పట్ల వివక్షత, బాలికలను దత్తత తీసుకోవడం, శబరిమలలో మహిళల ప్రవేశం, అవివాహితల గర్భస్రావ హక్కు, అత్యాచారం కేసుల్లో రెండు వేళ్లతో పరీక్ష రద్దు వంటి అనేక సంచలన తీర్పులు హైకోర్టులోనూ సుప్రీంక కోర్టు లోనూ కూడా వెలువరించారు. ప్రాథమిక హక్కుల రక్షణ, పర్యావరణ పరిరక్షణ విషయాల్లో ముందున్నారు. గుజరాత్ మారణకాండపై తీసిన చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ నిలిపివేతను కొట్టివేశారు. ఆదాయపన్ను శాఖపై వోడా ఫోన్ ఫిర్యాదును తోసిపుచ్చారు. మతతత్వ పూరితంగా ఓట్లు అడగడానికి, నిజమైన సమస్యలు చెప్పడానికి తేడా వుందని ఒక తీర్పులో స్పష్టంచేశారు. గోప్యత హక్కును సమర్థించే తీర్పునిచ్చారు. ఢిల్లీ పాలన ముఖ్యమంత్రిదే తప్ప లెఫ్టినెంట్ గవర్నర్‌ది కాదని స్పష్టంగా తీర్పునిచ్చారు. ఆధార్ చట్టం చెల్లుబాటును మెజార్టీ తీర్పు ఆమోదిస్తే అది సరైన రీతిలో రాజ్యాంగ బద్ధంగా ఆమోదించలేదని జస్టిస్ చంద్రచూడ్ ఒక్కరే మైనార్టీ తీర్పునిచ్చారు. సైన్యంలోనూ మహిళా అధికారుల పట్ల వివక్ష చెల్లదన్నారు. ఇలాంటివి ఇంకా చాలా వున్నాయి.

ఇలాంటి నేపథ్యంలో జస్టిస్ చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవలేదు. తన హయాంలో మరే సిజెఐ విషయంలోనూ మోడీ హాజరుకాకపోవడం జరగలేదు. ఇది పొరబాటనీ, ఆయన విముఖతకు నిదర్శనమనీ వ్యాఖ్యలు వచ్చాయి. కొంతమంది ప్రభుత్వ అనుకూల వ్యాఖ్యాతలు రెండేళ్ల పాటు వుండబోయే సిజెఐ చంద్రచూడ్ తీరును కనిపెట్టి వుండాలని రాయడం గమనించదగింది. న్యాయశాఖా మంత్రి కిరణ్ రిజిజు ఈ తరుణంలోనే కొలీజియం వ్యవస్థపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్ణయాధికారం ప్రభుత్వానిదే గాని న్యాయస్థానాలది కాదని చెబుతూ వచ్చారు. కొన్ని సంవత్సరాల తర్వాత న్యాయ కమిషన్‌ను పునర్నిర్మించారు.

సంప్రదాయికంగా ప్రమాణ స్వీకారానికి ముందు సిజెఐ ఇచ్చిన ఇంటర్వ్యూలలో సామాన్యునికి న్యాయం అందించడం మొదటి ప్రాధాన్యత అన్నారు. జస్టిస్ రమణ హయాంలో జడ్జిలపై విమర్శలను, ఆరోపణలను గట్టిగా ఖండిస్తూ వచ్చారు. గాజు ఇళ్లలో వలె భద్రత లేకుండా పోయిందన్నారు. ఇందుకు భిన్నంగా సిజెఐ చంద్రచూడ్ న్యాయమూర్తులు కూడా సోషల్ మీడియా విస్తరణను న్యాయమూర్తులు కూడా గుర్తించాలని విమర్శలకు సిద్ధం కావాలని సూచించారు. కొలీజియం వ్యవస్థ పరిస్థితిని బట్టి వచ్చిందే తప్ప ఉద్దేశపూర్వకమైంది కాదన్నారు. జడ్జిల నియామకం సమయంలో చాలా విషయాలు పరిశీలించాలంటే అందుకు ఒక వేదిక తప్పదనీ, అయితే నియామకాలు మాత్రం పారదర్శకంగా వుండాలని స్పష్టం చేశారు. న్యాయమూర్తులు వ్యక్తిగతంగా తీర్పరుల్లా జడ్జిమెంటల్‌గా వ్యవహరించరాదనీ, వాస్తవాలనుబట్టి నిర్ణయించాలని స్పష్టంచేశారు. జడ్జిల నియామకం పారదర్శకంగా వుండాలనీ అనేశారు.

బాధ్యతలు చేపట్టిన వెంటనే సిజెఐ చంద్రచూడ్ కేసులను నమోదు చేసి ధర్మాసనాల ముందుకు తెచ్చే విషయంలో పారదర్శకమైన ప్రకటన చేశారు. కేసుల భారం తగ్గించేందుకు అంతకు ముందు జరిగిన దానికి భిన్నంగా అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటానన్నారు. దీర్ఘకాలంగా మగ్గిపోతున్న బెయిలు దరఖాస్తులు, కేసుల బదిలీలు మాత్రం భారీ ఎత్తున ప్రతి రోజూ చేపట్టాలని నిర్ణయించారు. తొలి కొలీజియం సమావేశంలోనే ఏడుగురు హైకోర్టు న్యాయమూర్తులను బదిలీ చేశారు. దీనిపై తెలంగాణ, గుజరాత్ హైకోర్టులలో న్యాయవాదలు నిరసన తెలిపితే పిలిపించి చర్చలు చేసి కొన్ని మార్పులు చేశారు. అయినా ఎ.పి హైకోర్టు నుంచి ఇద్దరు న్యాయమూర్తుల బదిలీపై జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ గణేశ్‌ల బదిలీ గురించి రాజకీయ పరిభాషలో నిరసన సాగుతున్నది. ఇంతకు ముందు కోర్టులపై వైసిపి వారు ఆరోపణలు చేస్తే ఈ బదిలీలపై టిడిపికి అనుకూలమైన వారు కొందరు శృతిమించిన వ్యాఖ్యలు కూడా చేశారు. తాము సిఫార్సు చేసిన పేర్లను కేంద్రం తొక్కిపట్టడంపై సిజెఐ చంద్రచూడ్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. అంతేగాక సుప్రీంకోర్టు వీటి గురించి కేసు విచారణ చేపట్టి కేంద్రానికి నోటీసు కూడా ఇచ్చింది. కీలకమైన ఢిల్లీ, ముంబాయి హైకోర్టుల వంటివి కూడా గతం కన్నా తీవ్రమైన తీర్పులివ్వడం కనిపిస్తున్నది. మాజీ సిజెఐపై ఎ.పి ముఖ్యమంత్రి జగన్ గతంలో ఆరోపణలతో లేఖ రాయడం కూడా విచారణకు రానుంది. రాజధాని కేసులు, వాటిపై నిర్ణయం తీసుకోవడం గురించి రాజ్యాంగాధికారాలు కూడా ఇప్పుడు సుప్రీం ముందున్నాయి.

### సిఇసి నియామకం-ఏకపక్ష వైఖరి

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) నియామకంలో కేంద్రం అనుసరిస్తున్న ఏకపక్ష వైఖరిని లోపభూయిష్టమైన నియామకాలను జస్టిస్ జోసఫ్ నాయకత్వం లోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం ప్రశ్నించిన తీరు ఇటీవలి కాలంలో మనం ఎరుగనిది. రాజ్యాంగంలోని 324వ అధికరణం ప్రకారం సిఇసి ఆరేళ్ల కాలం గాని, 65 ఏళ్ల వయసు వరకూ గాని పదవిలో కొనసాగవచ్చు. కాని ఏరికోరి కేవలం ఏడాదిలోపు రిటైరయ్యే వారినే నియమించడం ద్వారా సిఇసిలు కీలుబొమ్మల్లా మార్చివేయబడుతున్నారు. వారేదైనా కీలకమైన నిర్ణయం తీసుకునే లోపే దిగిపోవలసిన స్థితి. తొలి సిఇసి ఎనిమిదేళ్లు పనిచేశారు. కాని కేంద్రం ఏరికోరి 1950లలో పుట్టిన వారినే ఎంపిక చేస్తున్నదని, వారు తమకు తలూపేలా వుండాలనుకుంటున్నదనీ సుప్రీం వ్యాఖ్యానించింది. యుపిఎ హయాంలో ఆరుగురు, మోడీ ఏడేళ్ల పాలనలో ఎనిమిది మంది సిఇసిలు మారారని గుర్తు చేసింది. రాజ్యాంగం ఈ నియామక ప్రక్రియపై పూర్తి స్పష్టతనివ్వలేదని సిఇసిని ఎంపిక చేసే కమిటీలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కూడా వుంటే మంచిదని సూచించింది. ఎన్నికల వ్యవస్థ స్వతంత్రతపై అనేక సందేహాలు ముసురుకుంటున్న వేళ సుప్రీం కోర్టు ఈ అంశాన్ని చేపట్టడం ఆహ్వానించదగింది. ఈ మాత్రం వ్యాఖ్యలు సహించలేని కేంద్ర అటార్నీ జనరల్ వెంకట రమణ మీరు మాట మీరవద్దు అనడం కేంద్రం వైఖరిని చెబుతుంది. న్యాయమూర్తులుంటే తప్పు జరగదని చెప్పలేమని ఆయన చేసిన వ్యాఖ్య అసహనపూరితమైంది. కొలీజియం ఒకటికి రెండు సార్లు చర్చించి న్యాయమూర్తుల పేర్లు సిఫార్సు చేశాక ఏమీ తేల్చకుండా కేంద్రం ఎడతెగని జాప్యం చేయడం సరికాదని కూడా ఇటీవల సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. మొత్తంపైన గత కొద్ది సంవత్సరాలుగా సుప్రీం కోర్టు ధోరణిలో కొంతైనా మార్పు కనిపించడం, స్వతంత్రత అవసరాన్ని నొక్కి చెప్పడం స్వాగతించదగింది. దీనిపై కేంద్రం స్పందనలూ సుప్రీం తదుపరి అడుగులూ కూడా జాగ్రత్తగా చూడాల్సి వుంటుంది. మోడీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలపైనా సమాఖ్యతత్వం, లౌకిక తత్వం, భావప్రకటనా స్వేచ్ఛ వంటి వాటిపైనా తీవ్ర దాడి చేస్తున్న సమయంలో వాటి రక్షణకు సుప్రీంకోర్టు కీలక పాత్ర వహించాలని ప్రజలు ఆశిస్తున్నారు. అప్పుడే అత్యున్నత న్యాయస్థానంపై కేంద్రం ఒత్తిడి పెరగడం కనిపిస్తూనే వుంది. మరి సిజెఐ చంద్రచూడ్ హయాంలో సుప్రీంకోర్టు కేంద్రం ఒత్తిడిని, దాడులను తట్టుకుని రాజ్యాంగ రక్షణకు తగు వైఖరి తీసుకుంటేే దేశానికి, ప్రజాస్వామ్యానికి గొప్ప మేలు జరుగుతుంది.

## చలి మంట



చెలరేగే చెట్ల కొమ్మల్లోంచి
ఊసులాడే ఆకుల సందుల్లోంచి
ముసిముసిగా నవ్విన కిరణాలు
ఒకింత చూపుల్ని ఒంపుతున్నాయి .

కరుణించని చలి
కొత్తగా కొరుకుతుంది
నిద్ర నుంచి లేవాలనే ఉంటుంది
గాలికి ఎదురీదాలనే ఉంటుంది
చెవుల్లో గాలులు గంతులేస్తున్నాయి.

మనసులో తపనలు
మధన పడుతుంటాయి
కాలాలు జారినపుడు
పూల పరిభాషలో వేసుకుంటాను

ఆకాశం రంగులు పులుముకున్నట్లు
కలల ప్రపంచంలో రంగుల పక్షిలా
ఎగురుతాను
పిల్ల కాలువ నీటిలా
చలి చలిగా వొణుకుతుంటాను

తెల్లవారు చలిమంట కోసం
ఎండిన ఆకుల కోసం
చూపులు పరితపిస్తుంటాయి
కాలాలు ఎంత గొప్పవో కదా
మనం ఎలా వున్నా
దాని ఉనికిని గుప్పెట్లో వాల్చుతుంది.
ఎంత పోడుబారినా
హత్తుకొనే చలి మంట పైనే
ఎంత ప్రేమ
వరికంకులపై పిచ్చుకలు వాలినట్లు. ..!

**– గవిడి శ్రీనివాస్**

## ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్ సామల బుచ్చిరెడ్డి



మేడిపల్లి, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో 2 ఎకరాల స్థలంలో రూ 7.2 కోట్ల ప్రభుత్వ వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులను మేయర్ సామల బుచ్చిరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, డీఈ శారదా తదితరులు పాల్గొన్నారు.

## కొఠారి వెంకట్రామ దిశ దినకర్మ హాజరైన టిఆర్ఎస్ నాయకులు



మధిర నవంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు టిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు కొటారు రాఘవరావు తల్లి కొటారు వెంకటమ్మదశదినకర్మకు హాజరై కొటారి వెంకట్రామ చిత్రపటానికి ఘనంగానివాళులర్పించిన తెరాస నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొఠారి రాఘవ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆమె ఆత్మ శాంతికి కలగాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు 8 వార్డ్ కౌన్సిలర్ అప్పారావు

## డిపిఆర్ సబార్టినేటర్ తలారి శ్రీశైలం మృతి

### శ్రద్ధాంజలి ఘటించిన అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



వికారాబాద్ బ్యూరో 28 నవంబర్ ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆఫీస్ సబార్డినేట్ తలారి శ్రీశైలం గుండె నొప్పితో సోమవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన శ్రీశైలం చిత్రపటం వద్ద అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ పూలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. శ్రీశైలం కుటుంబ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నివాళులు అర్పించిన వారిలో సహాయ పౌర సంబంధాల అధికారి ప్రభాకర్ , డిపిఆర్ఓ సిబ్బంది జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ , సతీష్ , హనుమంత్, వ్యవసాయ శాఖ ఏడిఏ రమాదేవి వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు

## టీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

శంకరపట్నం నవంబరు 28 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలో సోమవారం జరిగిన సమావేశంలో టిఆర్ఎస్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్ మాట్లాడుతూ... డిసెంబర్ ఒకటో తేదీన మొలంగూర్ లోని వి.ఎస్.ఆర్ గార్డెన్లో మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల నుంచి సర్పంచులు ఎంపీటీసీలు మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు రైతు సమన్వయకర్తలు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పెద్ద గోపవరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఎర్రుపాలెం నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండల పరిధిలోని పెద్ద గోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు సొసైటీ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, ఏఈఓ అర్చన, వైస్ ఇశ్రాయేలు, సొసైటీ డైరెక్టర్లు వేమిరెడ్డి వెంకటరెడ్డి, శీలం పుల్లారెడ్డి, తల్లపురెడ్డి రామిరెడ్డి, సీఈవో వీరారెడ్డి, రైతులు ఎదురు కృష్ణారెడ్డి, యన్నం సుధాకర్ రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, సత్యనారాయణ, శీలం కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది ప్రసాదు, సాంబయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠ్యపుస్తకాలను ప్రేమిస్తూ మార్గదర్శకులుగా ఎదగాలి



హుజూరాబాద్ నవంబరు 28 ప్రజాపాలన రిపోర్టర్ శంకరపట్నం: విద్యార్థులు పాఠ్యపుస్తకాలను ప్రేమిస్తూ మార్గదర్శకులుగా ఎదగాలని మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షుడు ప్రముఖ కవి రచయిత వ్యక్తిత్వ వికాసం నిపుణులు ఆధ్యాత్మిక గురువు డాక్టర్ నాగుల సత్యం పేర్కొన్నారు. ఆయన సోమవారం హుజూరాబాద్ పట్టణంలోనీ వాగ్దేవి డిగ్రీ కళాశాల ఫైనల్ విద్యార్థులకు వారి భవిష్యత్తుకు ఉపయోగపడే పలు ప్రధాన అంశాల మీద ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగు మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సెమినార్ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యం మాట్లాడుతూ.... విద్యార్థులు, యువత ప్రేమ వ్యవహారాలకు, చెడు వ్యసనాలకు, దూరంగా ఉండి పాఠ్యపుస్తకాలనే ప్రేమిస్తూ , అత్యధిక మార్కులు సంపాదించుకోవాలన్నారు . యువత విద్యార్థులు ప్రేమకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు పొద్దస్తమానం సెల్ ఫోన్లకు అలవాటుపడి, తమ ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోకూడదని డాక్టర్ సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. ఇష్టపడడం కూడా బలహీనతలో భాగమేనని సూచిస్తూ, బలహీనతలో ఎవరు సమర్థులు, బుద్ధిమంతులు కారని, ఎంతో ఉజ్జల భవిష్యత్తును ఇచ్చే పాఠ్యపుస్తకాలను ఇష్టపడి చదువుతు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు, ప్రతి విద్యార్థి సేవాభావాన్ని అలవర్చుకొని సమాజసేవలో భాగస్వాములు కావాలన్నారు. తల్లిదండ్రుల గురువుల కన్న కలలు నెరవేస్తూ, సమాజానికి మూల స్తంభముల విద్యార్థి పాత్రను పోషించి, దేశ భవిష్యత్తుకు, కుటుంబ భవిష్యత్తుకు వెలుగునిచ్చే సూర్య కిరణంలా విద్యార్థి పాత్రను అంతటి స్థాయిలో పోషించాలన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే రమేష్ డి శ్రీనివాస్ తిరుపతి నవీన్ సతీష్ స్వామి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## వడ్డెరలను బీసీ జాబితా నుండి ఎస్టీ జాబితాలోకి చేర్చాలి..



చౌటుప్పల్ నవంబర్ 28( ప్రజా పాలన ప్రతినిధి ) తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిల మల్లు ఆదేశాల మేరకు వడ్డెర కులస్తుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం నందు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బోదాసు నరసింహా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వెనుకబడిన వడ్డెర కులస్తులను బీసీ జాబితా నుండి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ పాలకమండలిని నియమించి వడ్డెర కార్పొరేషన్ కు 1000 కోట్ల నిధులు కేటాయించడంతోపాటు జనవ ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించి ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో వడ్డెరలకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. వడ్డెర కాంట్రాక్టర్ లకు ప్రభుత్వ పనుల్లో 20 శాతం ఈఎండి లేకుండా పనులు కేటాయించడంతోపాటు ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవకాశం కల్పించాలన్నారు.వడ్డెర కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి 20 లక్షల రూపాయలు,గాయపడిన వారికి 10 లక్షల రూపాయల ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు బోదాసు వెంకటేశం మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బోదాసు వెంకన్న,చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు కుంచపు శ్రీనివాస్,నాయకులు గండికోట రామరాజు,ఉప్పు తోట ముత్యాలు,ముద్దంగుల కృష్ణ, పల్లపు వెంకటేష్,దండుగుల యాదగిరి,బోదాసు యాదగిరి, గండికోట కృష్ణ,పల్లపు కృష్ణ, ఆలకుంట్ల శ్రీను,వీరయ్య, బోదాసు శ్రీను,పల్లపు చిన్న వెంకటేష్,పల్లపు శంకరయ్య, పల్లపు మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో హాజరైన శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క



ఎర్రుపాలెం నవంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రిపాలెం మండలం లో సోమవారం నాడు పలు కార్యక్రమంలో భాగంగా పర్యటించిన శాసనసభ్యులుమల్లు భట్టి విక్రమార్కజమలాపురం గ్రామంలో ఇటువల మరణించిన పలు కుటుంబాలు నునావత్ సామ్య నాయక్, పాతూరి కృష్ణ, గద్దల తేజ, బూసిపోగు అఖిల్, ఎలిశెట్టి బాబు, తుళ్ళూరి సీతారామయ్య, ములుపూరి సావిత్రమ్మ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబానికి. ప్రగాఢ సానుభూతి తెలిపిన మల్లు భట్టి విక్రమార్క వారితో పాటు కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు షేక్ జావిద్,వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు, కంచర్ల వెంకటనర్సయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు తలపురెడ్డి నాగిరెడ్డి మధిర నియోజవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, షేక్ ఇస్మాయిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, నన్నపనేని రామారావు, ఎస్టి సెల్ బాణవత్ శ్రీనివాసరావు నంద్రు జనార్ధన్, బూసిపోగు ప్రసాదరావు గద్దల రాబర్ట్, గూడేటి బాబురావు, పాముల లక్షణ రావు, దేవరకొండ ఏడుకొండలు, ఎలిశెట్టి వెంకయ్య, పార్శపు ప్రసాద్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే గిరి బిడ్డల వికాసం గురుకులల్లో కార్పొరేట్ విద్యకు దీటైన విద్య ప్రభుత్వం అందిస్తుంది ప్రభుత్వ విప్ .పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



(ప్రజా పాలన.)భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడలను ప్రారంభించిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ మైదానం నందు సోమవారం నాడు భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నేటి నుంచి నాలుగు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడలను ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %ఁ% పినపాక శాసనసభ్యులు %ఁ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు ప్రారంభించారు. ముందుగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత విద్యార్థులు ఘన స్వాగతం పలికారు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించి, ఉన్నత అధికారులు క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్ ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించారు, అనంతరం జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు,ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు మాట్లాడుతూ విద్యతోనే గిరిజన బిడ్డలకు వికాసం కలుగుతున్నదని అన్నారు, ఇందుకోసం సీఎం కేసీఆర్ గారు రాష్ట్రంలో విద్య వైద్యానికి పెద్ద పీట వేశారని గుర్తు చేశారు, విద్య ఆవశ్యకతను గుర్తించిన సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 1000కి పైగా గురుకులాలను ఏర్పాటు చేశారని, కార్పొరేటుకు దీటుగా నాణ్యమైన విద్యనందిస్తున్నారని గుర్తు చేశారు, విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చదువుతోపాటు క్రీడాలలోనూ రాణించాలని సూచించారు, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు, ఓటమిని కూడా స్ఫూర్తిగా తీసుకోవాలని చూశారు, ప్రభుత్వం కనిపిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని గిరిజన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు, తెలంగాణలోని గిరిజన విద్యార్థుల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షులు %ఁ% ఎమ్మెల్సీ శ్రీ తాత మధు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీ కోరం కనకయ్య , రాష్ట్ర ఉన్నత అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు,.

## మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులు



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 28 (ప్రజాపాలన,ప్రతినిధి) : మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారత ప్రథమ సామాజిక తత్వవేత్త అని, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడని, భారతీయ సామాజిక కార్యకర్త కుల వ్యవస్థ అన్నచి వేతలపై వివక్షతను, అన్యాయాలను, రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడని కొనియాడారు. అంటరానితనాన్ని నిర్మూలన కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి అని, విద్య కోసం తన జీవితాన్ని జాతికి అంకితం చేసిన ఆదర్శపరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, సంఘం జిల్లా నాయకులు మారుతి పటేల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చరణ్, దుర్గం సుధాకర్, ఏఐఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, పోల్కర్ సాయిరాం, అన్నయ్య, ప్రణయ్ కుమార్, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలో బంగారు పథకాలు సాధించిన శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు



చౌటుప్పల్ నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరుగుతున్నటువంటి ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ %ఁ% ఐ యూటీ సెలక్షన్లో భాగంగా 26-11-2022 శనివారం రోజున నిర్వహించిన తైక్వాండో పోటీలో శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు అయిన కాసాని ప్రశాంతి బి యెస్ సి ఎం.పీ.సీ.స మొదటి సంవత్సరం, (ఉమెన్స్ కోటాలో ) బొడ్డుపల్లి హేమంత్ బి యెస్ సి.బి.జెడ్.సి రెండవ సంవత్సరం (మేన్స్ కోటాలో ) గోల్డ్ మెడల్ సాధించాడు. మణిక్యాల వెంకట్రావు బి.యెస్.సి ఎం.పి.సి ద్వీతీయ సంవత్సరం సిల్వర్ మెడల్ సాధించారు.దీనితో పాటు నేషనల్ కి ఎంపికైన సందర్భంగా హేమంత్ ప్రశాంతి లను శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుబాష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ చెన్నగోని ఆంజనేయులు : విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బీమిడి సుభాష్ రెడ్డి , మాట్లాడుతూ ఇలాంటి విజయాలను మరెన్నో సాధించాలని తెలియజేశారు. కోచ్ శివ సాయి, సైదులు ను అభినందించారు ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## వడ్డెర్లనూ ఎస్టిలో కలపాలని ఉప్పల్ ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు బోదాస్ నరసింహ




మేడిపల్లి, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, చైర్మన్శివరాత్రి అయిలమల్లుఆదేశాల మేరకు రాష్ట్రంలో 33 జిల్లాలోని 594 మండలాల్లో సుమారు 35 నుండి 40 లక్షల మంది ఉన్న వడ్డెర్లనూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఎస్టిలో కలపాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు బోదాస్ నరసింహ ఉప్పల్ ఎమ్మార్వో గౌతం కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోదాస్ నరసింహ మాట్లాడుతూ మాకు రావాల్సిన న్యాయబద్ధమైన హక్కుల కోసం తెలంగాణ ప్రభుత్వం తీరుస్తుందనే ఉద్దేశంతో వడ్డెర కులానికి అందించాల్సిన డిమాండ్లు వడ్డెర్లను బీసీ నుండి తొలగించి ఎస్టిలో చేర్చాలి,వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ ను నియమించి, కార్పొరేషన్ కు 1000 కోట్లు నిధులు ఇవ్వాలి, చదువుకునే వడ్డెర విద్యార్థిని విద్యార్థులకు గురుకుల పాఠశాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి,వడ్డెర కాంట్రాక్టులకు ప్రభుత్వ పనుల్లో 20 శాతం ఈఎండి లేకుండా కేటాయించాలి,వడ్డెర్లకు బండ క్వారీల పైన 20% హక్కులను కల్పించాలి.వడ్డెర కార్మికులు వృత్తిలో ప్రమాద శాత్తు మరణిస్తే వారికి 20 లక్షలు రూపాయలు గాయపడిన వారికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ఇవ్వాలి.వడ్డెర జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించాలి, ప్రభుత్వ నామినేట్ పదవులను వడ్డెరలకు కేటాయించాలి.వడ్డెర కమ్యూనిటీ హాల్ ను ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలి, ఉప్పల్ భగవత్ లో ప్రభుత్వ నిర్మించబోతున్న వడ్డెర ఆత్మ గౌరవ భవనాన్ని మా సంఘం బలపరిచిన జెరిపెట్టి సత్యనారాయణ రాజు ట్రస్ట్ ద్వారా నిర్మాణం చేపట్టాలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో వడ్డెర్లకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండ్లను తీరుస్తుందనే ఉద్దేశంతో ఎమ్మార్వో అండ్ ఆర్డీవోలకు రాష్ట్రవ్యాప్తంగా వినతి పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం ప్రతినిధులు గండికోట హరి, పల్లపు కృష్ణ, దండుగుల వెంకటేష్, ఓర్స్ శ్రీనివాస్, వరికుప్పల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఫీ రియంబర్స్ కొరకు రోడెక్కిన యస్ఏపి కళాశాల విద్యార్థులు



వికారాబాద్ బ్యూరో 28 నవంబర్ ప్రజాపాలన : ఫీ రియంబర్స్ మెంట్, ఉపకార వేతనాలు మంజూరు చేయాలని యస్ఏపి ( శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ) కళాశాల విద్యార్థులు ధర్నా నిర్వహించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని యస్ఏపి కళాశాల ముందు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. హైదరాబాద్ నుండి తాండూరుకు వస్తున్న తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిని ప్రధాన రోడ్డుపై అటకాయించారు. ప్రిన్సిపాల్ డౌన్ డౌన్, విద్యాశాఖ మంత్రి డౌన్ డౌన్ అను నినాదాలతో ప్రధాన రోడ్డంతా దద్దరిల్లింది. వెంటనే స్పందించిన తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో ఫోన్ లో మాట్లాడి విద్యార్థులు ఫీ రియంబర్స్ మెంటు, స్కాలర్ షిప్స్ గురించి ఆందోళన చేస్తున్నారని చెప్పారు. రూ. 11000 నుంచి 21 వేల వరకు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు.

## "జ్యోతిరావు పూలే" 132వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన మండల పట్టణ కాంగ్రెస్



మధిర నవంబర్ రూరల్ 28 ప్రజాపాలన ప్రతినిధి సోమవారం నాడు మండల పట్టణకాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి నివాళులు అర్పించిన మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గొప్ప సంఘసంస్కర్త మహిళల విద్య కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే"132వవర్ధంతి సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసిఘనంగ్గానివాళులర్పించారుఈ సందర్భంగా మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే స్త్రీలకు విద్య నిషేధమని ప్రవచించిన మనుస్మృతినితిరస్కరించారని. మహాత్మా జ్యోతిరావు పూలే ఆధునిక భారతీయ నవయుగ వైతాళికుడు. వెనుకబడిన సామాజిక వర్గాలకు చెందిన మాలి కులంలో జన్మించి భారతదేశానికి మార్గదర్శనం చేసిన మహనీయులు. ఎందరో పూలే నుండి స్ఫూర్తి పొంది సంఘ సంస్కరణలు చేపట్టారు. సమాజంలో నిరక్షరాస్యత, మూఢ విశ్వాసాలు, ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంగ్లాండు వారి వలస పాలన, దురాగతాలు, బాల్య వివాహాలు కొనసాగుతున్న కాలంలో జన్మించి స్వయంకృషితో దేశానికి వెలుగుదివ్వె అయ్యారు. మరాఠీలో, ఇంగ్లీషులో చదువుకొని, రెండు భాషల్లోను అనేక రచనలు చేశారు. సామాజిక ఉద్యమకారుడిగా పూలే స్పృశించని అంశం లేదు. కుటుంబ వ్యవస్థలో కొనసాగుతున్న వివక్షను ప్రశ్నించారు. మనుషులందరూ సమానమేనని, దేవుడు ఒక్కడే అని, మనిషిని మనిషిగా గౌరవించాలని, కులాన్నిబట్టి కాదని, జీవితమంతా పోరాడారు.పాశ్చాత్య దేశాల్లోని ప్రజాస్వామ్య వ్యవస్థలను, విలువలను, సంస్కృతిని, జీవన విధానాన్ని అధ్యయనం చేశారు అన్నారుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లిదారా బాలరాజులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి నియోజకవర్గ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు లికోరంపల్లి చంటిలి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్రా ఉద్దండయ్యలి కాంగ్రెస్ నాయకులు లిఆదిమూలం శ్రీనివాసరావు, కోట నాగరాజు, కోటా డేవిడ్, పుట్ట పుల్లారావు, మైలవరపు చక్రి బోల్లెద్దు రాజేంద్రలివుట్ల రాంబాబు అల్లినగరం ఎంపీటీసీ చిలక బత్తిని జయరాజు. బొలె పోగు సత్యానందం కంచి పోగు ల జరు ఖమ్మంపాటి నాగయ్య. ఖమ్మంపాటి వీరయ్య. పలమల బాబురావు. మోదుగు బాబులి. మొదలగువారు పాల్గొన్నారు .

## జ్యోతిరావు పూలే దేశానికి చేసిన సేవలు మరువలేనివి



చేవెళ్ల నియోజకవర్గం: ప్రజాపాలన :మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాల ను, ఆలోచనలను నేటి యువత సాకారం చేయాలని చేవెళ్ల అంబేద్కర్ యువ జన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రం లో సోమవారం నాడు మహాత్మా జ్యోతిరా వు పూలే వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మహాత్మా జ్యోతిరావు పూలే మరువలేని గొప్ప సంఘసంస్కర్తని, జ్యోతిరావు పూలే దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. మహిళల విద్య కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పూలే జీవితాంతం పోరాటం చేశారన్నారు. పూలే కలలు కన్న రాజ్యం రావాలంటే ప్రజలంతా చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. సమాజంలో మార్పు కోసం పూలే చేసిన త్యాగాలను నేటి తరానికి వివరించాలని సూచించారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బురాన్ విఠలయ్య, మద్దెల జంగయ్య, దామరగిద్ద అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాచనపల్లి రామస్వామి,ఆలిండియా అంబేద్కర్ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బ్యాగరి ప్రభాకర్, సమత సైనిక్ దళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఏర్పుల మల్లేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తలారి శ్రీనివాస్, ఆలిండియా అంబేద్కర్ సంఘం చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా సమతా సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠ్యపుస్తకాలను ప్రేమిస్తూ మార్గదర్శకులుగా ఎదగాలి



కరీంనగర్ నవంబర్ 28 ప్రజాపాలన రిపోర్టర్ శంకరపట్నం: విద్యార్థులు పాఠ్యపుస్తకాలను ప్రేమిస్తూ మార్గదర్శకులుగా ఎదగాలని మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షుడు ప్రముఖ కవి రచయిత వ్యక్తిత్వ వికాసం నిపుణులు ఆధ్యాత్మిక గురువు డాక్టర్ నాగుల సత్యం పేర్కొన్నారు. ఆయన సోమవారం కరీంనగర్ పట్టణంలోనీ వాగ్దేవి డిగ్రీ కళాశాల ఫైనల్ విద్యార్థులకు వారి భవిష్యత్తుకు ఉపయోగపడే పలు ప్రధాన అంశాల మీద ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగు మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సెమినార్ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యం మాట్లాడుతూ.... విద్యార్థులు, యువత ప్రేమ వ్యవహారాలకు, చెడు వ్యసనాలకు, దూరంగా ఉండి పాఠ్యపుస్తకాలనే ప్రేమిస్తూ , అత్యధిక మార్కులు సంపాదించుకోవాలన్నారు . యువత విద్యార్థులు ప్రేమకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు పొద్దస్తమానం సెల్ ఫోన్లకు అలవాటుపడి, తమ ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోకూడదని డాక్టర్ సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. ఇష్టపడడం కూడా బలహీనతలో భాగమేనని సూచిస్తూ, బలహీనతలో ఎవరు సమర్థులు, బుద్ధిమంతులు కారని, ఎంతో ఉజ్జల భవిష్యత్తును ఇచ్చే పాఠ్యపుస్తకాలను ఇష్టపడి చదువుతు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు, ప్రతి విద్యార్థి సేవాభావాన్ని అలవర్చుకొని సమాజసేవలో భాగస్వాములు కావాలన్నారు. తల్లిదండ్రుల గురువుల కన్న కలలు నెరవేస్తూ, సమాజానికి మూల స్తంభముల విద్యార్థి పాత్రను పోషించి, దేశ భవిష్యత్తుకు, కుటుంబ భవిష్యత్తుకు వెలుగునిచ్చే సూర్య కిరణంలా విద్యార్థి పాత్రను అంతటి స్థాయిలో పోషించాలన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే రమేష్ డి శ్రీనివాస్ తిరుపతి నవీన్ సతీష్ స్వామి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |
| ఎల్.వెంకట్ | మందమర్రి | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | కేతనపల్లి | 9701844456 |
| సాయిబాబు | భద్రాద్రి కొత్తగూడెం | 9603149645 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| ఊదిరి మహేష్ | చౌటుప్పల్ | 9550941419 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవేళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |


## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 131వ వర్ధంతి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 28 ప్రజాపాలన ప్రతినిధి: సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గోప్ప సంఘ సంస్కర్త మహత్మ జ్యోతిరావు పూలే గారి 131 వర్ధంతి సందర్భంగా తెరాస జిల్లా నాయకులు కానుగుల మహేష్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లో మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు . అర్పించారు వారు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష అంటరానితనం పై పోరాటం చేసి వెనకబడిన బడుగు బలహీనవర్గాల హక్కులు మహిళలకు విద్యవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త సామాజిక ఉద్యమకారులు మార్గదర్శి శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే గారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ %దీ% కృష్ణయ్య గారు తెరాస సీనియర్ నాయకులు భర్తకి రాజు లకుమల్ల వేణుగోపాల్ బుట్టి మహేందర్ ఎం. ముత్యాలు భుజంగా చారి కే. నరసింహ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన మేయర్ సామల బుచ్చిరెడ్డి



మేడిపల్లి, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 8,9వ డివిజన్ల పరిధిలోని ద్వారకా నగర్ పేస్ 2 లో రూ 15 లక్షలతో డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్లు సీసా వెంకటేష్ గౌడ్, మోదుగు లావణ్య శేఖర్ రెడ్డిలతో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి, మోదుగు మోహన్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడిలో పాల్గొన్న బాధావత్ సైదులు నాయక్..



వైరా, నవంబర్ 28 (ప్రజా పాలన న్యూస్): వైరా నియోజకవర్గ పరిధిలోని కొనిజర్ల మండలంలోని ఉప్పల చిలక గ్రామంలో సోమవారం అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ లంబాడ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ సైదులు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వాములను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు 40 రోజుల పాటు కఠోర దీక్ష చేసి చివరిరోజు శబరిమల వెళ్లి మొక్కులు తీర్చుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు మంగీలాల్, సంతులాల్, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు బాలు, తదితరులు పాల్గొన్నారు.

## కొటారి వెంకటమ్మకు ఘన నివాళులు అర్పించిన మున్నూరు కాపు



మధిర రూరల్ నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు టిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడు కొఠారి రాఘవ అమ్మ దిశ దిన కర్మకు హాజరైన మున్నూరు కాపు సభ్యులు జిలుగుమాడు గ్రామంలో కొఠారి రాఘవ గ మాతృమూర్తి కొటారి వెంకటమ్మ దశదినకర్మకు హాజరైన టౌన్ కార్యదర్శి దేవిశెట్టికృష్ణ,శ్రీపాలిశెట్టివెంకట్రావు,మిరియాల సీతారామయ్య,లంకిమల్ల నాగేశ్వరరావు, కరివేదుల కృష్ణారావు కొటారి శ్రీనివాసరావు, చిన్నంశెట్టి మణికంఠ,పాల్గొని వారి కొటారు వెంకట వెంకట్రామచిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మున్నూరు కాపు సభ్యులు ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ ఆళ్ల కృష్ణ మాట్లాడుతూ కొఠారి రాఘవ కుటుంబానికి రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవిచంద్ర ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సభ్యులు పెద్దలు ఆకుల గాంధీ శెట్టి రంగారావు శ్రీనివాస్ పలువురు రాజకీయనాయక మున్నూరు కాపు సభ్యులు ఫోన్ ద్వారా ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కొఠారి రాఘవ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.వారి కొఠారి వెంకట్రామ ఆత్మ కు శాంతి కలగాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు తెలిపారు

# వైఎస్ షర్మిల ప్రజా ప్రస్థాన పాదయాత్ర 3500 కి.మీ. పూర్తి

## వైయస్సార్ టిపి అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఉప్పరి ప్రసాద్



వికారాబాద్ బ్యూరో 28 నవంబర్ ప్రజా పాలన : వైయస్ షర్మిల ప్రజాప్రస్థాన పాదయాత్ర 3,500 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నదని వైయస్సార్ టిపి అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఉప్పరి ప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో వైయస్సార్ టిపి అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఉప్పరి ప్రసాద్ వైఎస్ఆర్ టిపి నాయకులతో కలిసి కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని శుభాభివందనాలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పరి ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్ర చేపట్టిందన్నారు. రాజన్న సంక్షేమ పాలన తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా వైఎస్ షర్మిల కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గత ఏడాది అక్టోబర్ 20న చేవెళ్ల నుండి ప్రారంభమైన ప్రజాప్రస్థానం పాదయాత్ర ఉమ్మడి ఎనిమిది జిల్లాలు పూర్తిచేసుకుని ఉమ్మడి వరంగల్ జిల్లాలో తన ప్రజా ప్రస్థాన పాదయాత్రను కొనసాగిస్తున్నారని వివరించారు. షర్మిల చేస్తున్న ప్రజాప్రస్థాన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. చేవెళ్ల గడ్డ నుండి ప్రారంభమైన ప్రజాప్రస్థానం పాదయాత్ర ఇప్పటివరకు 75 నియోజకవర్గాలలో కొనసాగిందిని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట వద్ద 3500 కిలోమీటర్ల వద్ద పైలాన్ ను ఆవిష్కరించారని ప్రసాద్ అన్నాడు. 222 రోజులలో 208 మండలాలు, 61 మున్సిపాలిటీలు,1863 గ్రామాలు, 4 ప్రధాన కార్పొరేట్లలో ప్రజా ప్రస్థాన పాదయాత్ర కొనసాగిందని తెలిపారు. వైయస్సార్ టిపి ఆవిర్భవించిన ఏడాదిలోనే వైయస్ షర్మిల ప్రజా క్షేత్రంలో అనేక పోరాటాలు చేశారని ఉప్పరి ప్రసాద్ గుర్తు చేశారు. పాదయాత్ర లోను తన ఉద్యమాలను ఆపలేదని 8 ఏళ్లుగా ప్రతిపక్షాలు పట్టించుకోకున్నా ప్రజలకు అండగా నిలిచారని వెల్లడించారు. కెసిఆర్ నియంత అవినీతి పాలనకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారని ఆయన అన్నారు. నిరుద్యోగ నిరాహార దీక్ష 38 వారాల పాటు నిర్విరామంగా కొనసాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల్ వైఎస్ఆర్ టిపి అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మర్పల్లి మండల అధ్యక్షుడు పిల్లోడి కర్ణాకర్, మోమిన్ పేట్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగిని కుమార్, వికారాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ శశివర్ధన్, అధికార ప్రతినిధి రమేష్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజు నాయక్, అధికార ప్రతినిధి వసంత్ కుమార్, మోమినిపెట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇసాక్, వికారాబాద్ టౌన్ క్రిస్టియన్ ప్రెసిడెంట్ బందెయ్య కార్యకర్తలు పి యాదవ రెడ్డి, ఎండి అజీమ్, మల్లేశం, నితిన్, సురేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి




మంచిర్యాల టౌన్, నవంబర్ 28, ప్రజాపాలన: ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆశా వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు ఆధ్వర్యంలో సోమవారం రోజున హాజిపూర్ మండలం గుడిపేటలోని జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం జిల్లా వైద్య శాఖ అధికారి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సి ఐ టి యు జిల్లా కార్యదర్శి, సమ్మక్క ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ గతంలో పలు సమస్యలు పరిష్కరించాలని జిల్లా వైద్య శాఖ అధికారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, అధికారి కూడా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్న సమస్యలు పరిష్కారం కాలేదని ఈ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఆశా వర్కర్స్ ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించి పెండింగ్ పి ఆర్ సి ని వెంటనే చెల్లించాలని. అర్హులైన ఆశాలను రెండవ ఎ ఎన్ ఎం లుగా ప్రమోట్ చేయాలని టార్గెట్ల పేరుతో వేధింపులు ఆపాలని రూ.20 లక్షలు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కోశాధికారి సరోజ, ఉపాధ్యక్షురాలు అరుంధతి, లీలా, రాణి, కవిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, నవంబర్ 28, ప్రజాపాలన : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను మంచిర్యాల లోని బెల్లంపల్లి చౌరస్తాలో తెలంగాణ బి సి జాగృతి ఆధ్వర్యంలో 132వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ బి సి జాగృతి పూలే చౌరస్తాలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని స్థాపించుటకై చేస్తున్న డిమాండ్ ను మా మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ లో చర్చించి పర్మిషన్ ఇచ్చే విధంగా తీర్మానం చేస్తామని అన్నారు. పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్ ,మాజీ వైస్ చైర్మన్ నల్ల శంకర్, సీనియర్ నాయకులు బిసి తుల మధుసూదన్, బేర ప్రభాకర్ బొలిశెట్టి రాజలింగు, గడ్డం సుధాకర్ కల్వల సుధాకర్, నులిగొండ ప్రకాష్, రాజేశం గౌడ్, తెలంగాణ బి సి జాగృతి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నారెడ్ల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు మడుపు రామ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 26-28 తేదీల్లో హైదరాబాద్లో ఎన్ పి ఆర్ డి అఖిల భారత 3వ మహాసభలు




ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 28 ప్రజాపాలన ప్రతినిధి: డిసెంబర్ 26న హైదరాబాద్ లో బహిరంగ సభ జాతీయ మహాసభల పోస్టర్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి సారిగా డిసెంబర్ 26-28 తేదీల్లో ఎన్ పి ఆర్ డి అఖిల భారత మహాసభలు జరుగుతున్నాయి అభినందనియమన్ని అన్నారు, వికలాంగుల జిల్లా కార్యదర్శి జేర్కోని రాజు మాట్లాడుతూ దేశ వ్యాపితంగా 22రాష్ట్ర నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలని 33 జిల్లాలో వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలపై సెమినార్స్ చర్చగిస్టులు నిర్వహిస్తున్నామని అన్నారు. డిసెంబర్ 26నాడు వేలాది మంది వికలాంగులతో హైదరాబాద్ నగరంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 27, 28తేదీల్లో ప్రతినిధుల సభ ఉంటుందని అన్నారు. హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలకు వికలాంగులు అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అశాన్నగారి భుజంగరెడ్డి కోశాదికారి దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్ జిల్లా నాయకులు బుస్సు పాండు రంగారెడ్డి మహిళా విభాగం తాళ్ళా నిర్మల తదితరులు పాల్గొన్నారు

## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకై ఆర్డిఓ ఆఫీస్ ముందు నిరసన





చౌటుప్పల్ నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) మునుగోడు నియోజకవర్గ చౌటుప్పల మండల కేంద్రంలో గత ఎన్నికలలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చి ప్రభుత్వ మొండి వైఖరిగా వ్యవహరించడం వల్ల నిరసనగా ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆర్డిఓ ఆఫీస్ కి ర్యాలీగా వెళ్ళి నిరసన తెలిపి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో %గూ×జజ% సభ్యురాలు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ పోల్వాయి స్రవంతిరెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని లేని యెడల నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున నిరసన కార్యక్రుమాలు, ఆమరణ నిరాహారదీక్ష చేయాడానికి సిద్ధం అని హెచ్చరించడం జరిగింది ఈ మొక్క కార్యక్రమంలో %గూజజ% ప్రతినిధి పున్న కైలాషనేత, నాయకులు తిరుపతి రవీందర్, సుర్వి నర్సింహ్మా, ముప్పిడి సైదులు, మల్కాపురం నర్సింహ్మా, లందగిరి భీమయ్య, ఊదరి శ్యామ్, బోయ దేవేందర్, చెరుకు లింగస్వామి ఊదరి శీను, ఊదరి రాజు, %చీూఖ×% రాష్ట్ర కార్యదర్శి భీమనపల్లి శివ అందంట వెంకటేష్, ఎర్ర గౌతమ్, నవీన్, శివ, రవి, దిలీప్, శ్రీవణ్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల పాదయాత్ర బస్సును దగ్ధం చేయటం దుర్మార్గం: వైయస్సార్ టిపి మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్



మద్దెల మధిరనవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి నియోజవర్గ పరిధిలోప్రజా సమస్యలపై శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకులు వైఎస్ షర్మిల పాదయాత్ర బస్సును దగ్ధం చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ మద్దెల ప్రసాద రావు చింతకాని ముదిగొండ బోనకల్లు మధిర ఎర్రుపాలెం మండల అధ్యక్షులు వాకా వీరారెడ్డి సామినేని రవి మౌలానా ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి వేమిరెడ్డి మల్లారెడ్డి సోమవారం ప్రకటనలో ఖండించారు వైఎస్ షర్మిలకు ప్రజల నుండి అపూర్వస్పందన లభించడంతో ఓర్వలేని దుండగులు షర్మిల బస్సుని దగ్ధం చేశారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పులిబిడ్డ షర్మిల ఇటువంటి ఉడత ఊపులకు భయపడరని వారు తెలిపారు. షర్మిల బస్సును దగ్ధం చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు

## గ్రామాభివృద్ధికి దివిస్ సహకారం అభినందనీయం



చౌటుప్పల్ నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) చౌటుప్పల్ మండలంలోని జై కేసారం గ్రామంలో దివిస్ లేబరేటరీ లేబరేటరీస్ లిమిటెడ్ వారు 19,18,506/- అంచనా విలువ గల రెండు అదనపు తరగతుల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కొరూరి సైదుల్ మరియు గ్రామ ఎంపీటీసీ మందాల శ్రీశైలం చేతుల మీదగా శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సైదులు మాట్లాడుతూ దివిస్ వారు రెండు తరగతు గదులు మంజూరు చేసినందుకు విద్యార్థులు గ్రామస్తులు పంచాయతీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు దివిస్ వారు విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు ప్రతి సంవత్సరం విద్యార్థులకు నోటుబుక్కులు బ్యాగులు తగిన సామాగ్రి అందిస్తున్నారని కొనియాడారు ఇదివరకు కంప్యూటర్ లాబ్ తో పాటు కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ ని నియమించి బోధన చెప్పిస్తున్నారన్నారు విద్యాభివృద్ధికి గామాభివృద్ధికి దివిస్ వారు ఎల్లప్పుడు ముందుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బండమీది యమునా యాదగిరి, వార్డ్ మెంబర్స్ మందల శేఖర్, పోలోజు శారద బిక్షమాచారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు,

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ ప్రదీప్ రెడ్డి..




తల్లాడ, నవంబర్ 28 (ప్రజాపాలన న్యూస్): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి అన్నారు . సోమవారం కుర్నవల్లి సొసైటీలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని మేలైన ధాన్యాన్ని ఏ ఈ ఓ ద్వారా ధ్రువపత్రం పొంది సొసైటీలో కొనుగోలు కేంద్రం వద్ద అమ్ముకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అయిలూరి లక్ష్మి, ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య, అయిలూరిపెద్ద వెంకటరెడ్డి, అయిలూరికృష్ణారెడ్డి, అయిలూరి శివారెడ్డి పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన జడ్పీటీసి నిత్య నిరంజన్ రెడ్డి




ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 28 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నిధులు మరియు ఎంపిటిసి నిధులతో ఈరోజు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా లింగంపల్లి గ్రామంలో పర్యటించిన జడ్పిటిసి త్వరలో జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయించి విడతలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు, మంచాల మండలం అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు,అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నమని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయానందం,సర్పంచ్ పెర్క వినోద మూర్తి.వార్డు మెంబర్లు ఐలయ్య, సుదర్శన్ రెడ్డి, కిష్టయ్య, గ్రామస్తులు శ్రీనివాసరెడ్డి, బూర శివగౌడ్, మహేష్, రాజిరెడ్డి, కాలనీ వాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే: ఎమ్మెల్యే మంచిరెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 28 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమీకృత మత్స్యఅభివృద్ధి పథకాలలో భాగంగా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 8లక్షల 50వేల చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి .ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా మన తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేసి మత్స్యకారులను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నా ఏకైక ప్రభుత్వం దేశంలోనే మనదని అన్నారు.కార్యక్రమంలో ఎంపిపి కృపేష్, చైర్ పర్సన్ స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, అసిస్టెంట్ డైరెక్టర్ ఫిశరీస్ డిపార్ట్మెంట్ సుకీర్తి, గంగపుత్ర, ముదిరాజ్ సంఘ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయట్లేదు: 6వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్



వికారాబాద్ బ్యూరో 28 నవంబర్ ప్రజా పాలన : వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయట్లేదని 6వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్ ఆరోపించారు. ఆరవ వార్డుకు సంబంధించి వెంకటాపూర్ తండాలో కౌన్సిలర్ చందర్ నాయక్ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు 6 శాతం నుండి 10 శాతం వరకు రిజర్వేషన్లు పెంచిన సందర్భాన్ని పురస్కరించుకొని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు సన్మానం చేయడం సమంజసం కాదని అన్నారు. 6వ వార్డు అభివృద్ధికి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని సంప్రదించి నిధులు మంజూరు చేయించుకొని వచ్చానని స్పష్టం చేశారు. మంత్రి ఇచ్చిన నిధులతోనే ఆరవ వార్డును అభివృద్ధి పథంలో పయనించే విధంగా కృషి చేశానని వివరించారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ చందర్ నాయక్ కు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వెంకటాపూర్ తండా సమీపములోని పెద్దమ్మ ఆలయం ప్రాంగణంలో గిరిజన జాతి బిడ్డలతో సన్మాన సభ ఏర్పాటు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సన్మాన సభ ద్వారా మా గిరిజన జాతి బిడ్డల మధ్య ఎమ్మెల్యే చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నట్లుగా అనుమానం కలుగుతున్నదని చందర్ నాయక్ విచారం వ్యక్తం చేశారు. స్మశాన వాటిక కొరకు స్థలము కొరకు పోరాడి సాధించుకున్న నేను దారి చూపలేనా అని ప్రశ్నించారు. స్థలము ఇచ్చినవారు దారి ఇవ్వకుండా ఉంటారా అని అన్నారు. స్వయంగా ఎమ్మెల్యే నే వచ్చి స్మశాన వాటికకు దారి చూపగలరా అని సందేహం వ్యక్తం చేశారు.

## టిబిఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా కుమ్మరి మల్లయ్య



మంచిర్యాల టౌన్, నవంబర్ 28, ప్రజాపాలన:తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం టిబిఎస్ఎస్ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడిగా నేతకాని సంఘం అధ్యక్షుడు, సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం అధ్యక్షుడుగా అనేక ఉద్యమాలు చేసిన కుమ్మరి మల్లయ్య ను నియమించినట్లు సంఘం అధ్యక్షుడు, న్యాయవాది మోతె రాజలింగు తెలిపారు.ఈ మేరకు సోమవారం మల్లయ్య కు నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం రాజలింగు మాట్లాడారు. బలహీనవర్గాల హక్కుల పరిరక్షణకు సంఘం కృషి చేయాలని, వారి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ అభివృద్ధి కొరకు కృషి చేయాలని అన్నారు.




# 'బాబా' కోసం మళ్లీ డబ్బింగ్ చెప్పిన సూపర్ స్టార్!



ఈ మధ్య స్టార్ హీరోలు నటించిన సినిమాల్లో వారి కెరీర్ ని మలుపు తిప్పిన బ్లాక్ బస్టర్ మూవీస్ ని రీ మాస్టర్ చేస్తూ రీ రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోల బర్త్ డేలని టార్గెట్ చేసుకుని రిలీజ్ చేస్తున్న సినిమాలు ఇన్నేళ్ల తరువాత కూడా మంచి వసూళ్లని రాబడుతుండటంతో చాలా మంది ఈ తరహా సినిమాలని రీమాస్టర్ చేస్తూ రీ రిలీజ్ కి రెడీ అవుతున్నారు. ఈ సరికొత్త ట్రెండ్ కు సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'పోకిరి'తో శ్రీకారం చుట్టారు.ఆ తరువాత పవన్ కల్యాణ్ జల్సా ప్రభాస్ వర్షం రెబల్ బిల్లా.. వంటి సినిమాలు కూడా రీ రిలీజ్ కావడం తెలిసిందే. సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ నటించిన 'చెన్నకేశవరెడ్డి'ని కూడా ఇదే తరహాలో రిలీజ్ చేశారు. ఇక ఈ ట్రెండ్ నిర్మాతలకు మరోసారి కాసులు కురిపిస్తుండటంతో ఫ్లాప్ సినిమాలని కూడా పనిలో పనిగా లైన్ లో పెడుతూ రీమాస్టర్ చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ తరహా సినిమాలకు ఫ్యాన్స్ భారీ స్థాయిలో ఎగబడుతుండటంతో ఈ తరమా సినిమాల రీ రిలీజ్ ల పరంపర అప్రతిహతంగా కొనసాగుతోంది.త్వరలో సూపర్ స్టార్ కృష్ణ నటించి తెరకెక్కించిన తొలి 70 ఎం ఎం మూవీ 'సింహాసనం'ని 8కెలో రీమాస్టర్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. త్వరలోనే ఈ మూవీని రీ రిలీజ్ చేయబోతున్నారు. ఇదిలా వుంటే సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా సురేష్ కృష్ణ అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించిన మూవీ 'బాబా'. 2002 ఆగస్టు 15న తమిళ తెలుగు భాషల్లో విడుదలైన ఈ మూవీని రీమాస్టర్ చేసి రీ రిలీజ్ చేయబోతున్నారు.20 ఏళ్ల తరువాత మళ్లీ ఈ మూవీని మరిన్ని ప్రత్యేకతలతో తమిళ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.

# 'సీతారామం' దర్శకుడు మరో క్లాసిక్ స్టోరీతోనా?



'అందాల రాక్షసి' తర్వాత దర్శకుడు హను రాఘవపూడికి అంతకు మించిన పేరు తీసుకొచ్చింది 'సీతారామం'. ఇటీవల రిలీజ్ అయిన సినిమా సక్సెస్ గురించి మాటల్లో చెప్పలేనిది. టాలీవుడ్ లవ్ స్టోరీల్లో మరో క్లాసిక్ హిట్ ఇది. 'అందాల రాక్షసి' మంచి దర్శకుడిగా పేరు తెచ్చింది తప్ప కమర్షియల్ గా వర్కౌట్ కాలేదు. కానీ 'సీతారామం' పేరుతో పాటు కాసులు భారీగానే తెచ్చిపెట్టింది.ఈ నేపథ్యంలో టాలీవుడ్ లో హను ఐడెంటిటీ కూడా చాలా ఛేంజ్ అయింది. ఒకప్పుడు ముఖం చాటేసే నిర్మాతలు ఇప్పుడు ఎదురెళ్లి అతనితో సినిమాలు చేస్తాం అంటున్నారు. మా బ్యానర్లో సినిమాలు చేయండి అంటూ అడ్వాన్సులు చెల్లించడానికి రెడీగా ఉన్నారు. దీంతో దర్శకుడిగా హను కెరీర్ ఓ ట్రాక్ లో పడినట్లే. ఇప్పుడు పెద్ద బ్యానర్లో అవకాశాలు వస్తున్నాయి.మళ్లీ రెండు..ఫ్లాప్ లు ఇచ్చినా సీతారామం సక్సెస్ కొన్నాళ్ల పాటు కాపాడుతుందని చెప్పొచ్చు. అయినా హను ఈసారి సక్సెస్ ని కంటున్యూ చేయాలనుకుంటున్నాడు. పోటీ వాతావరణంలో నెమ్మదిగా సాగితే పనవ్వదని గ్రహించి వేగం పెంచినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరోసారి తాను నమ్మిన ఫార్ములా బేస్డ్ చిత్రాన్నే తీయడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం.మరోసారి ఓ క్లాసిక్ లవ్ స్టోరీని సిద్ధం చేసే పనిలో పడ్డట్లు తెలుస్తోంది.

# ఈ ఇద్దరి లాంటి వాళ్లుంటే థియేటర్లకు పండగే!



ఈ మధ్య దక్షిణాదిలో కొత్త ట్రెండ్ మొదలైంది. దర్శకుడే హీరోగా మారి వండర్స్ క్రియేట్ చేస్తున్నాడు. కోలీవుడ్ శాండల్ వుడ్ లో ఈ ట్రెండ్ చాలా కాలం క్రితమే మొదలైంది. కానీ అది ఇప్పుడు ఇండియా వ్యాప్తంగా సంచలనాలు సృష్టిస్తూ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చర్చకు తెర తీస్తోంది. తమిళ ఇండస్ట్రీలో శశికుమార్ దర్శకుడిగా హీరోగా తనదైన మార్కు సినిమాలతో ఆకట్టుకుంటూ విజయాల్ని సొంతం చేసుకుంటున్నారు.అదే తరహాలో శాండల్ వుడ్ లోనూ శెట్టి త్రయం రాజ్ బి. శెట్టి రిషబ్ శెట్టి రక్షిత్ శెట్టి దర్శకులుగా హీరోలుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. రాజ్ బి. శెట్టి రిషబ్ శెట్టి కలిసి నటించిన కన్నడ గ్యాంగ్ స్టర్ మూవీ 'గరుడ గమన వృషభ వాహన'. ఈ మూవీలోని కీలక పాత్రలో రాజ్ బి. శెట్టి నటించడమే కాకుండా డైరెక్ట్ చేశాడు. ఇది అక్కడ సంచలన విజయాన్ని సాధించింది. ఇదే కాకుండా పలు సినిమాల్లో నటించి తెరకెక్కించాడు.రిషబ్ శెట్టి కూడా అంతే. పలు సినిమాలకు డైరెక్టర్ పని చేసిన రిషబ్ శెట్టి హీరోగానూ రాణిస్తున్నాడు. రీసెంట్ గా రిషబ్ శెట్టి హీరోగా నటించి రూపొందించిన లేటెస్ట్ సెన్సేషన్ 'కాంతార'. సైలెంట్ గా విడుదలైన ఈ మూవీ దేశ వ్యాప్తంగా ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. విడుదలైన అన్ని భాషల్లోనూ రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతూ సంచలనాలు సృష్టిస్తోంది. ఇప్పటి వరకు ఈ మూవీ రూ. 400 కోట్ల మైలురాయిని అధిగమించి రికార్డు దశగా పయనిస్తోంది.ఈ మూవీ అందించిన సక్సెస్ తో త్వరలో 'కాంతార 2'ని కూడా రిషబ్ శెట్టి మొదలు పెట్టబోతున్నాడు. దీనికి సంబంధించిన స్టోరీ డెవలాపింగ్ వర్క్ జరుగుతోంది. త్వరలోనే అనౌన్స్ చేసే అవకాశం వుందని తెలిసింది. ఇక ఇదే తరహాలో మరో దర్శక హీరో ప్రదీప్ రంగనాథన్ సంచలనం సృష్టిస్తున్నాడు. వాట్సాప్ కాదల్ కాలేజ్ డైరీస్ హైవే కాదలీ యాప్ లాక్ వంటి షార్ట్ ఫిలింస్ తో మంచి పేరు తెచ్చుకున్న ప్రదీప్ రంగనాథన్ 'కోమాలి' సినిమాతో దర్శకుడిగా సత్తా చాటుకున్నాడు.'జయం' రవి కాజల్ అగర్వాల్ జంటగా నటించిన ఈ మూవీని రూ. 15 కోట్లతో నిర్మిస్తే రూ. 50 కోట్లు వసూలు చేయడం విశేషం.

# వరుణ్ అన్నది ప్రభాస్ గురించేనా..?



టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ ఎవరంటే అందరికీ టక్కున గుర్తొచ్చేది యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్. ఇండస్ట్రీలో దాదాపుగా పెళ్లీడుకొచ్చిన హీరోలంతా పెళ్లి చేసుకొని ఓ ఇంటివారయ్యారు. డార్లింగ్ ఎప్పుడు వివాహ బంధంలో అడుగుపెడతారని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభాస్ ప్రస్తుతం బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ తో డేటింగ్ లో ఉన్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.ప్రభాస్ మరియు కృతి సనన్ జంటగా 'ఆదిపురుష్' అనే సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారని.. షూటింగ్ లేకున్నా ప్రభాస్ ముంబై వెళ్లి కృతిని కలుస్తున్నాడని బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. ఆ మధ్య 'ఆదిపురుష్' టీజర్ లాంచ్ లో వీరిద్దరూ చాలా క్లోజ్ గా కనిపించడంతో ఇద్దరి మధ్య ఏదో వ్యవహారం నడుస్తోందని పుకార్లు పుట్టుకొచ్చాయి.అయితే బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ తాజాగా కృతి సనన్ డేటింగ్ గురించి మాట్లాడిన మాటలు.. పరోక్షంగా ప్రభాస్ గురించేనా? అనే సందేహాలు వ్యక్తమయ్యేలా చేసాయి. 'తోడేలు' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా వరుణ్ - కృతి ఓ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ.. "కృతి మనసులో ఒక హీరో ఉన్నాడు. అతను ఇప్పుడు ముంబైలో లేడు. కానీ దీపికా పడుకునేతో షూటింగ్ లో ఉన్నాడు" అని అన్నాడు.వరుణ్ ధావన్ చేసిన ఈ వ్యాఖ్యలే ఇప్పుడు ప్రభాస్ - కృతి సనన్ డేటింగ్ లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టడానికి కారణమయ్యాయి. దీపిక పదుకొణె ప్రస్తుతం ప్రభాస్ తో కలిసి 'ప్రాజెక్ట్ %ఖ%' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దీపిక నటిస్తున్న మిగతా సినిమాల హీరోలకు పెళ్ళిళ్ళు అయిపోయాయి. అందులోనూ వరుణ్ అలా చెప్తున్న సమయంలో కృతి సిగ్గు పడుతూ చిరునవ్వులు చిందిస్తూ కనిపించింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.దీనికి తోడు ఇటీవల కృతి సనన్ పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఎవరిని పెళ్లి చేసుకుంటారు? అని కొందరు హీరోలను ఆప్షన్స్ గా ఇస్తే.. అమ్మడు ప్రభాస్ పేరు చెప్పింది. ఇప్పుడు వరుణ్ ధావన్ కూడా ప్రభాస్ గురించే అన్నాడేమో అనే సందేహాలు రేకెత్తించాడు. ఇలా వీటన్నింటినీ లింక్ చేసుకుంటున్న నెటిజన్లు.. ప్రభాస్ - కృతి మధ్య రిలేషన్ షిప్ నిజమేనన్న భావనని నిజం చేస్తోందని కామెంట్స్ చేస్తున్నారు. ఫ్యాన్స్ సైతం ఇదే నిజమన్నట్లు పోస్టులు పెడుతున్నారు.వాస్తవానికి స్టార్ హీరోయిన్ అనుష్కతో ప్రభాస్ 'బిల్లా' 'మిర్చి' వంటి సినిమాలు చేసినపుడు.. వీరి మధ్య ఏదో వ్యవహారం నడుస్తోందని రూమర్స్ వచ్చాయి. 'బాహుబలి' సినిమా కోసం మూడోసారి కలవడంతో ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి. అయితే తామిద్దరం మంచి స్నేహితులమే అని పుకార్లను కొట్టిపారేశారు. అయినప్పటికీ వాటికి బ్రేక్ పడకపోవడంతో.. పట్టించుకోవడం మానేశారు.

# ధనుష్ - రానా లతో కమ్ముల బిగ్ ప్లానింగ్?



ఫిదా- లవ్ స్టోరి లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన శేఖర్ కమ్ముల కొంత గ్యాప్ తీసుకుని మళ్లీ బరిలో దిగుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ధనుష్ తో ద్విభాషా చిత్రానికి కమ్ముల సన్నాహకాల్లో ఉన్నారు. ట్యాలెంటెడ్ ధనుష్ ఇప్పుడు తమిళ-తెలుగు ద్విభాషా చిత్రం వాతీ చేస్తున్నాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 2023లో గ్రాండ్ గా విడుదల కానుంది. గత సంవత్సరం ధనుష్- శేఖర్ కమ్ముల కాంబినేషన్ లో త్రిభాషా చిత్రాన్ని నిర్మాతలు అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రీప్రొడక్షన్ పనులు సహా కాస్టింగ్ ఎంపికల్లో కమ్ముల బిజీగా ఉన్నారు.ఎట్టకేలకు ఈ సినిమా 29 నవంబర్ ఉదయం అధికారికంగా లాంచ్ కానుందని సమాచారం. జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ తో శేఖర్ కమ్ముల చేతులు కలుపడం భారీ అంచనాలను పెంచుతోంది. ఈ భారీ చిత్రాన్ని తెలుగు- తమిళం- హిందీ భాషల్లో తెరకెక్కించనున్నట్లు నిర్మాతలు తెలిపారు.ఏషియన్ సినిమాస్ నారాయణ్ దాస్ నారంగ్ - పుస్కుర్ రామ్మోహన్ రావు సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ ని నిర్మిస్తున్నారు. ప్రాజెక్ట్కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ధనుష్ సరసన కథానాయికగా నటించేది ఎవరు? అన్నది తెలియాల్సి ఉంది. రాజకీయాల నేపథ్యంలో కాన్సెప్ట్? టాలీవుడ్ లో వున్న మోస్ట్ టాలెంటెడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల. 'డాలర్ డ్రీమ్స్' నుంచి 'ఫిదా'-'లవ్ స్టోరి' వరకు ఆయన ఎంచుకున్న కథ కథలో తనదైన మార్కు సెన్సిబులిటీస్ ఎప్పుడూ మిస్ కాలేదు. అదే ఆయనకు ఓ ప్రత్యేక దర్శకుడిగా నిలబెట్టింది. 'ఫిదా' చిత్రంలో తెలంగాణ అమ్మాయి ప్రేమకథ.. పెళ్లి నేపథ్యంలో సినిమాని నడిపించి ఆకట్టుకున్న శేఖర్ కమ్ముల లవ్ స్టోరి కోసం కూడా తెలంగాణనే నేపథ్యంగా ఎంచుకున్నారు.ఇప్పుడు ధనుష్ తో మూవీ లవ్ స్టోరి కాదని తెలుస్తోంది.

# మూడో దృశ్యం పాన్ ఇండియాలో ప్లాన్ చేస్తున్నారా?




మలయాళం సినిమా 'దృశ్యం' మాతృభాష సహా తమిళ్..తెలుగు...హిందీ భాషల్లో ఎంత పెద్ద సక్సెస్ సాధించిందో తెలిసిందే. మలయాళం కంటెంట్ పాన్ ఇండియా వైడ్ ఈ రేంజ్ లో ఫేమస్ అవ్వడం అన్నది ఇదే తొలిసారి. రీమేక్ వెర్షన్కి భాషని బట్టి వేర్వేరు దర్శకులు పనిచేసినప్పటికీ ఫలితం అన్నిచోట్లా ఒకేలా వచ్చింది. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు భాగాలు మాతృకను మించి తెలుగు..హిందీ భాషల్లో పెద్ద సక్సెస్ సాధించాయి.మాతృకలో మోహన్ లాల్ ..తమిళ్ లో కమల్ హాసన్..తెలుగులో వెంకటేష్..హిందీలో అజయ్ దేవగణ్ నటించిన సంగతి తెలిసిందే. ఇటీవలే హిందీ వెర్షన్ కూడా రిలీజ్ అయి భారీ విజయాన్ని సాధించింది.ఈ నేపథ్యంలో దృశ్యం మూడవ భాగాన్ని పాన్ ఇండియాలో ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ఒరిజినల్ వెర్షన్ కథ సిద్ధమైంది. మిగతా భాషల్లో కూడా కథసిద్ధం చేసి అన్ని చోట్లా ఒకేసారి షూటింగ్ మొదలు నుంచి రిలీజ్ కూడా ఒకేసారి చేయాలని ప్లాన్ చేస్తున్నారుట.హిందీ వెర్షన్ కి దర్శకత్వం వహించిన అభిషేక్ పాఠక్ కూడా ఇదే మాటని సమర్థించారు. మూడో సినిమా కోసం ప్రేక్షకుల నుంచి గట్టిగానే డిమాండ్ వ్యక్తం అవుతోంది. ప్రేక్షకుల్ని కథతో మరింత థ్రిల్ కి గురి చేయాలి. కథ విషయంలో ఈసారి ఇంకా పకడ్బందీగా వ్యవహరించాలి. సినిమా మంచి వసూళ్లు రాబట్టడానికి ఇదే సరైన సమయం.వారు ఆసక్తి చూపించినప్పుడు మనం సినిమాలు ధైర్యంగా చేయాలన్నారు. తెలుగు దృశ్యం-2 నేరుగా ఓటీటీలో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. కోవిడ్ పాండమిక్ సమయంలో థియేటర్ రిలీజ్ ఇబ్బంది కరంగా మారడంతో నేరుగా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.దృశ్యం తెలుగు వెర్షన్ మొదటి భాగానికి శ్రీప్రియ దర్శకత్వం వహించగా ..రెండవ భాగానిక మాత్రం జీతు జోసెఫ్నే ఆ బాధ్యతలు తీసుకున్నారు. తెలుగులో భారీ విజయం సాధించడంతోనే మాతృక దర్శకుడు రంగంలోకి దిగారు. మరి మూడవ భాగం విషయంలో ఎలాంటి నిర్ణయాలతో ముందుకు సాగుతారో చూడాలి.

PAY BACK TO SOCIETY SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989